ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## స్టాక్ మార్కెట్‌లో వరుస లాభాలు



WEDNESDAY 8TH OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 189 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 8 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 189 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ


CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే కాళేశ్వరం

# మరమ్మత్తులు

తుమ్మడిహట్టిపై రెండు ప్రత్యామ్నాయాలు

అధికారులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్



### బిసి రిజర్వేషన్లపై నేడు

# హైకోర్టులో విచారణ

మంత్రులు అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

అభిషేక్ సింఘ్వీతో తాజాగా చర్చ



హైదరాబాద్,అక్టోబర్ 7:

బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సామాజిక న్యాయం దిశగా చారిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్న ఈ వ్యవహారంలో ఏ మాత్రం నిర్లక్ష్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా పర్యవేక్షి స్తున్నారు. బుధవారం హైకోర్టులో కేసు విచారణకు రానున్న సందర్భంగా మంత్రులు, న్యాయనిపుణలుతో చర్చించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక

### కొమరం భీం పోరాటం..

# ఆత్మగౌరవం కోసమే

### మంత్రి సీతక్క

హైదరాబాద్, అక్టోబర్7

ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీం వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్‌పై ఆ మహనీయుడు విగ్రహానికి మంత్రి సీతక్క పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొమరం భీం వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని.. దానికి అనుగుణంగా ప్రత్యేక జీవో ఇచ్చామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆ మహానాయకుడి వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. కొమరం భీం పోరాటం.. ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటమని చెప్పుకొచ్చారు. 'మా గుడాల్లో మా రాజ్యం కావాలని మా అడవుల మీద మాకు హక్కు ఉండాలని పోరాటం చేశారు' అని గుర్తు చేశారు. వారి పోరాటాల ఫలితంగానే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, తొలి ప్రధాని నెహ్రూ ఆదివాసి గిరిజనులకు రాజ్యాంగంలో ప్రత్యేక రక్షణలు కల్పించారని తెలిపారు. కొమరం భీం స్ఫూర్తితో గిరిజన మంత్రిత్వ శాఖ ఏర్పాటు అయ్యిందని వెల్లడించారు. రాజ్యాంగంలో ఈశాన్య రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి కల్పించారన్నారు. మైదాన ప్రాంత రాష్ట్రాల్లోని ఆదివాసీల పరిరక్షణ కోసం షెడ్యూల్ 5ను రాజ్యాంగంలో చేర్చారని చెప్పారు. ఐటీడీఏ ఏర్పాటులోనూ కొమరం భీం స్ఫూర్తి ఉందన్నారు. ఆదివాసీల అభివృద్ధితోనే కొమరం భీం ఆశయాలు నెరవేరుతాయని చెప్పుకొచ్చారు. గిరిజన ఆదివాసీల అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని

మిగతా 2లో..



### ఉపాధి హామీ పథకం నిధులు

# దుర్వినియోగం

### కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్




ఢిల్లీ, అక్టోబర్7

ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అన్నదాతల ఆదాయం రెట్టింపు చేసేందుకు చర్యలు చేపట్టామని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు సహకారం ఎందుకు అందించడం లేదని గిరిరాజ్ సింగ్ ప్రశ్నించారు. గతంలో ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగం అయ్యాయని.. ఇప్పుడు కూడా దుర్వినియోగం అవుతున్నాయని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడమే కాదని.. రాష్ట్ర రైతాంగానికి మద్దతుగా

మిగతా 2లో..

## పుతిన్‌కు మోదీ ఫోన్



ఢిల్లీ, అక్టోబర్7

రష్యా అధ్యక్షుడు వ్లాడిమిర్ పుతిన్ కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారంనాడు ఫోన్ చేశారు. పుతిన్ 73వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. చిరకాలం సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. వ్యక్తిగతంగా తమ మధ్య ఉన్న స్నేహం, ఇరుదేశాల పటిష్ట ద్వైపాక్షిక సంబంధాలపై

మిగతా 2లో..

### సుప్రీంలో తెలంగాణ ప్రభుత్వానికి

# ఊరట



హైదరాబాద్, అక్టోబర్7

గ్రూప్ -1 పరీక్షల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు లో ఊరట లభించింది. గ్రూప్ -1 పరీక్షలపై తెలంగాణ హైకోర్టు మధ్యంతర తీర్పుపై జోక్యానికి సుప్రీంకోర్టు నిరాకరించింది.

మిగతా 2లో..

# రైతులు అధైర్యపడొద్దు..

## మేము అండగా ఉంటాం: కిషన్ రెడ్డి

ఢిల్లీ, అక్టోబర్7

పత్తి రైతుల కు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి భరోసా కల్పించారు. అన్న దాతలు తక్కువ ధరకు పత్తిని బయట అమ్మవద్దని.. ఆలస్య మైన సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి పంటని అమ్మాలని సూచించారు. 12 శాతం కంటే తక్కువ తేమ ఉన్న కాటన్ కార్పొరేషన్ కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పంటని అమ్మడానికి 122 పత్తి కొనుగోలు కేంద్రాలు ఉంటా యని.. ఎవరైనా రైతులను మోసం చేస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తరపునరైతులకు అండగా ఉంటామని హామీచ్చారు.

మిగతా 2లో..





## అడ్లూరి వ్యాఖ్యలపై స్పందించను

### మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, అక్టోబర్7

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తేలికగా స్పందించారు. ఇటీవల జరిగిన రహ్మత్‌నగర్ సమావేశం తర్వాత మంత్రుల మధ్య విభేదాల వార్తలు

మిగతా 2లో..

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా

# నవీన్ యాదవ్..!



హైదరాబాద్, అక్టోబర్7

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్ కి లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై పార్టీ శ్రేణులతో ఈ రోజు(మంగళవారం) జూమ్ మీటింగ్ నిర్వహించారు.

మిగతా 2లో..

### ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే కాళేశ్వరం

# మరమ్మత్తులు

హైదరాబాద్,అక్టోబరు7:
ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మరమ్మతులు చేపడతాం అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.. డిజైన్లు రూపొందించేందుకు జాతీయ నైపుణ్య సంస్థల కోసం నోటిఫికేషన్ ఇచ్చాం అని అన్నారు. శాస్త్రీయ పద్ధతిలో పారదర్శకంగా మరమ్మతులు చేపడతాం అన్నారు. తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తుమ్మిడిహట్టి విషయంలో రెండు ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కాలువల విషయంలో ఈనెల 22 లోపు నిర్ణయం తీసుకుంటామన్నారు. మైలారం ద్వారా సుందిళ్లకు ఒక కాలువ ప్రతిపాదన, నేరుగా ఎల్లంపల్లికి నీటి తరలింపు ఇంకో ప్రతిపాదన ఉంది. వ్యయం, హైడ్రాలిక్, ఇంధనం, అన్నీ పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. రెండు ప్రతిపాదనలపై ఇంజినీర్లు 2 వారాల్లోపు నివేదిక ఇవ్వాలని కోరాం. 2027 డిసెంబర్ నాటికి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తి చేయాలన్నది మా లక్ష్యం. వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. డిండి ఎత్తిపోతలపై అధికారులు 3 రోజుల్లోగా నివేదిక అందించాలి' అని ఉత్తమ్ అన్నారు.

### బిసి రిజర్వేషన్లపై నేడు

# హైకోర్టులో విచారణ

సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశం సామాజిక సమతుల్యతకు సంబంధించిన కీలకమైన అంశమని ప్రభుత్వం భావిస్తోంది. కేసు పురోగతిని గంట గంటకు పర్యవేక్షిస్తూ, న్యాయపరంగా ఏ మార్పులు వచ్చినా తక్షణమే వ్యూహాన్ని సవరించుకునేలా ప్రత్యేక టీమ్‌ను సీఎం రేవంత్ ఏర్పాటు చేశారు. న్యాయ పోరాటంతో పాటు రాజకీయ, సామాజిక వర్గాల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు కూడా సమాంతరంగా కొనసాగుతున్నాయి. సుప్రీంకోర్టు నుంచి హైకోర్టు దాకా ప్రతి దశలోనూ బీసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తన పూర్తి శక్తిని వినియోగిస్తోంది. సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా తెలంగాణ తరఫున ప్రముఖ న్యాయ నిపుణులు అభిషేక్ సింఘ్వి, సిద్దార్థ దవే లు హాజరై వాదనలు వినిపించారు. ఈ విచారణకు ముందే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశాలు ఇవ్వడంతో, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి లతో కూడిన బృందం ఢిల్లీ వెళ్లి న్యాయ నిపుణులతో విస్తృతంగా చర్చించింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా భట్టి విక్రమార్క, మంత్రుల బృందం స్వయంగా సుప్రీంకోర్టు విచారణను ప్రత్యక్షంగా పర్యవేక్షించింది. ఈ క్రమంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వి తో ఫోన్ లో మాట్లాడారు. బుధవారం హైకోర్టులో జరగనున్న బీసీ రిజర్వేషన్ల కేసు విచారణకు స్వయంగా హాజరై వాదనలు వినిపించాలని ఆయన కోరారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఢిల్లీలో సింఘ్విని కలసి ఇదే విషయమై విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత సున్నితమైనదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా న్యాయస్థానంలో బలమైన వాదనలు వినిపించాలని వారు కోరారు. హైకోర్టులో జరగనున్న విచారణకు ముందు, కేసు పురోగతిపై సమగ్ర సమీక్ష జరపాలని సీఎం నిర్ణయించారు.

## స్టాక్ మార్కెట్‌లో వరుస లాభాలు

ముంబయి,అక్టోబర్ 7: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు సూచీలకు బలాన్ని ఇచ్చాయి. క్యూ2 ఫలితాల సీజన్ ప్రారంభం వేళ ప్రాఫిట్ బుకింగ్ కనిపించింది. ఈ కారణంగా సూచీలు స్వల్ప లాభాలకే పరిమితమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 81,883.95 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,790.12) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,309.56 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. ఆఖర్లో లాభాల స్వీకరణతో 136.63 పాయింట్ల లాభంతో 81,926.75 వద్ద ముగిసింది. నిఫ్టీ 30.65 పాయింట్ల లాభపడి 25,108.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.78గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, టాటా మోటార్స్, ట్రెంట్, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ షేర్లు ప్రధానంగా నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.34 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3957 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## పొన్నం,అడ్లూరి మధ్య వ్యవహారం
## పరస్పర విమర్శలతో వేడెక్కిన రాజకీయం

హైదరాబాద్,అక్టోబర్ 7: జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. మంత్రి పొన్నం వ్యాఖ్యలపై తాజాగా, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పందిస్తూ.. ఓ వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన పొరపాటును ఒప్పుకొని క్షమాపణ చెబితే పొన్నంకు గౌరవంగా ఉంటుందన్నారు. మాదిగలు అంటే మీకు అంత చిన్న చూపా, అని సీరియస్ అయ్యారు. అన్న మాటను సమర్థించుకుని ఇప్పటి వరకు రియాక్ట్ కాకుండా ఉన్నావంటే ఈ విషయం నీ విజ్ఞతకే వదిలేస్తున్నాను అని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. సహచర మంత్రిని, ఎస్సీ సామాజిక వర్గం నేతను ఆ మాట అంటుంటే చూస్తూ ఉంటావా అని మంత్రి వివేక్ వెంకటస్వామిని మంత్రి లక్ష్మణ్ కుమార్ నిలదీశారు. ఇక, మంత్రి పొన్నం ప్రభాకర్– అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎపిసోడ్ పై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ రంగ ప్రవేశం చేశారు. ఇద్దరు మంత్రులకు ఫోన్ చేసి ఇరువురు సంయమనం పాటించాలని చెప్పినట్లు సమాచారం. అడ్లూరినీ ఉద్దేశించి పొన్నం కామెంట్స్ చేశారని ప్రచారం.. అడ్లూరిని ఉద్దేశించి మాట్లాడలేదని పొన్నం వివరణ ఇచ్చారు. పొన్నం కామెంట్స్‌ని తప్పు పట్టిన మంత్రి శ్రీధర్ బాబు.. పార్టీకి, ప్రభుత్వానికి ఇది మంచిది కాదంటూ శ్రీధర్ బాబు హితవు పలికారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మనస్పర్థలపై పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ స్పందించారు. ఈ మేరకు మీడియం సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మహేష్ గౌడ్ ఫోన్ చేశారు. ఇద్దరు సమన్వయంతో కలిసి పని చేసుకోవాలని మహేష్ గౌడ్ సూచించారు. పొన్నం ప్రభాకర్ లాగా అహంకారంగా మాట్లాడటం తనకురాదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. మంత్రి వివేక్ లాగా తన దగ్గర డబ్బులు లేవని స్పష్టం చేశారు. తాను మంత్రి కావడం, ఆ సామాజిక వర్గంలో పుట్టడం తన తప్పా.. అని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో సోనియా, రాహుల్, ఖర్గే, మీనాక్షిని కలుస్తానని వివరించారు. తాను కుర్చీలో కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోతున్నారని చెప్పారు. తాను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం తాను ఆదిలాబాద్ పర్యటనలో ఉన్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు వచ్చిన వెంటనే కాంగ్రెస్ నేతలను కలుస్తానని అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు. తాను మాదిగ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని కాబట్టే మంత్రి పదవి వచ్చిందని అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. నేను మంత్రి కావడం.. మా సామాజికవర్గంలో పుట్టడం తప్పా? అని ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. అయితే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యలపై తాను స్పందించనని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అడ్లూరి లక్ష్మణ్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. పీసీసీ అధ్యక్షుడు నాతో మాట్లాడారు..

# కొమరం భీం పోరాటం..
# ఆత్మగౌరవం కోసమే

ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అన్నారు. గిరిజన ప్రాంతాల్లో రేవంత్ రెడ్డి ఆదివాసి గిరిజనులకు ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారన్నారు. సోనియా గాంధీ నాయకత్వంలో ఆదివాసి గిరిజనులకు పోడు హక్కులు కల్పించారని తెలిపారు. ఉద్యోగాల భర్తీలోనూ ఆదివాసి గిరిజనులకు ప్రత్యేక హక్కులు కల్పించామని పేర్కొన్నారు. ఏజెన్సీ ఏరియాలో ఆదివాసి గిరిజనులకు ఉద్యోగాలు కల్పించేందుకు జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. అందరికీ భూములు, ఇండ్లు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే కొమరం భీం ఆశయాలను సాధించిన వాళ్లమవుతామని సీతక్క అన్నారు.
తెలంగాణ ఉద్యమ నినాదం కూడా నీళ్లు నిధులు నియామకాలన్నారు. అంతకుముందే జల్ జంగల్ జమీన్ పోరాటాలు చేశారని.. ఆ స్ఫూర్తితోనే తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం సాగిందని గుర్తుచేశారు. కొమరం భీం వర్ధంతి అధికారికంగా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, ట్రైబల్ శాఖ మంత్రి లక్ష్మణ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. సమాజం కోసం పాటుపడిన వారి త్యాగాలను కొనియాడాలన్నారు. కేవలం సంబరాలు చేసుకుంటే సరిపోదని.. వారి త్యాగాలను గుర్తు చేసుకొని వారి స్ఫూర్తిని ముందుతరాలకు అందజేయాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# రైతులు అధైర్యపడొద్దు..

పత్తిని చివరి వరకు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు కిషన్‌రెడ్డి.

**పత్తిలో తేమ 12 శాతం మించొద్దు..**
పత్తిలో తేమ 12 శాతం మించకుండా ఉండాలని సూచించారు. కాటన్ కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. 122 సెంటర్లలో పత్తి కొనుగోలు జరుగుతోందని తెలిపారు. తేమశాతం కొలిచే మిషన్లు కొనుగోలు కేంద్రాల్లో ఉంటాయని వెల్లడించారు. రైతులకు అండగా 122 సెంటర్లలోని కమిటీలు ఉండాలని ఆదేశించారు. ఇవాళ(మంగళవారం) కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి చర్చించారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌కి విజ్ఞాపనలు అందజేశారు కిషన్‌రెడ్డి.

**మౌలిక వసతులు పెంచాలి..**
ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర జోలి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ని తాను కలిశానని తెలిపారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలను వివరించానని పేర్కొన్నారు. తెలంగాణలో కేవలం పత్తి కొనుగోలు ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.65 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. తెలంగాణలో మౌలిక వసతులు పెంచాలని సూచించారు. కాటన్ ఉత్పత్తి కేంద్రాలు పెంచాలని దిశానిర్దేశం చేశారు. మహారాష్ట్ర కోలలో హై డెన్సిటీ ప్లాంటేషన్ చేస్తున్నారని, తెలంగాణలో ఎందుకు చేయడం లేదని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తనను అడుగుతున్నారని చెప్పుకొచ్చారు. రైతుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. పత్తిలో తేమశాతం తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సూచించారు కిషన్‌రెడ్డి.

**ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలి..**
రైతుల్లో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన తీసుకురావాలని కోరారు. అందరూ ఒకేసారి పత్తిని జిన్నింగ్ మిల్స్‌కి తీసుకురావడంతో పంట కొనుగోలు చేయడంలో ఇబ్బంది ఏర్పడుతోందని వివరించారు. ఆన్‌లైన్‌లో ముందస్తుగానే పత్తిని ఏరోజు తీసుకువస్తారనేది రిజిస్టర్ చేసుకుంటే సమస్య ఉండదని చెప్పుకొచ్చారు. సీసీఐ నుంచి నేరుగా రైతుల ఖాతాకు డబ్బు వెళ్తుందని స్పష్టం చేశారు. ఇతర దేశాల్లో కాటన్ రేటు తక్కువగా ఉందని తెలిపారు. ఉపాధి హామీ నిధులని పత్తిలో తేమ తగ్గించేందుకు రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేయాలని సూచించారు. మహారాష్ట్ర అకోలాలో హై డెన్సిటీ ప్లాంటేషన్ ద్వారా ఉత్పత్తి పెరిగి రైతుల ఆదాయం పెరుగుతోందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కిషన్‌రెడ్డి సూచించారు.

# ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగం

తెలంగాణ ప్రభుత్వం నిలవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తమ బాధ్యత నుంచి ఎందుకు తప్పుకుంటుందని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి ఎంత పత్తి ఉత్పత్తి అయితే అంత కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు స్మార్ట్ ఫోన్స్ లేకుండానే నిధులు వెళ్తున్నాయా అని ప్రశ్నించారు గిరిరాజ్ సింగ్.

**తెలంగాణ నుంచి రూ. 65 వేల కోట్ల పత్తి కొనుగోళ్లు**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013 నుంచి 2014 వరకు రూ.12, 500 కోట్ల పత్తి కొనుగోళ్లు చేస్తే.. ప్రస్తుతం రూ.73,000 కోట్ల పత్తి కొనుగోళ్లు జరిగాయని వెల్లడించారు. రూ. 65 వేల కోట్ల పత్తి కొనుగోళ్లు కేవలం తెలంగాణ నుంచే జరిగాయని వెల్లడించారు. ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అన్నదాతల ఆదాయం రెట్టింపు చేసేందుకు చర్యలు చేపట్టామని ఉద్ఘాటించారు. 2014లో క్వింటా పత్తి ధర రూ.3,700లు ఉంటే.. ఇప్పుడు క్వింటా రూ.7,710ల ధర ఉందని నొక్కిచెప్పారు. మరో గ్రేడ్ రకం గతంలో క్వింటా రూ. 4 వేలు ఉంటే.. ప్రస్తుతం క్వింటా రూ. 8,110లుగా ఉందని వివరించారు. ఇవాళ(మంగళవారం) కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడారు గిరిరాజ్ సింగ్.

**క్వాలిటీ సీడ్స్ ఇవ్వాలి..**
తెలంగాణలో 80 శాతం పత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. తెలంగాణలో 20 లక్షల మంది పత్తి రైతులు ,18 లక్షల హెక్టార్లలో పత్తి పంట పండిస్తున్నారని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు సహకారం ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. పత్తి రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఒక అప్లికేషన్ ప్రారంభించిదని... రైతులు అందులో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో పత్తి కొనుగోళ్ల కోసం గతేడాది 110 సెంటర్లు ఉన్నాయని.. ఇప్పుడు122 సెంటర్లు ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తనను కోరారని చెప్పుకొచ్చారు. గతంలో పత్తిని ఎంత సేకరించామో.. ఈ ఏడాది కూడా అలానే పత్తిని సేకరిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు మద్దతుగా నిలవాలని సూచించారు. పత్తిలో తేమ శాతాన్ని తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ స్థాయిలో ఓ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు మద్దతుగా నిలవాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం క్వాలిటీ సీడ్స్ ఇవ్వాలని సూచించారు గిరిరాజ్ సింగ్.

# పుతిన్‌కు మోదీ ఫోన్

కూడా ఉభయులూ మాట్లాడుకున్నారు. ఇరుదేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నట్టు పునరుద్ఘాటించారు.
ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఇంధనం, రక్షణ, అంతరిక్ష సహకారం, ఇరుదేశాల ప్రజల మధ్యనున్న మైత్రీ సంబంధాలపై ఉభయ నేతలు చర్చించారు. న్యూక్లియర్ ఎనర్జీ, రక్షణ పరిశ్రమల భాగస్వామ్యం సహా పలు వ్యూహాత్మక ప్రాజెక్టులు ఊపందుకోవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

**ఇండియా–రష్యా వార్షిక సదస్సు**

ఇండియా–రష్యా 23వ వార్షిక సదస్సుకు పుతిన్‌ను ప్రధాని మోదీ ఆహ్వానిస్తూ, ఆయన రాక కోసం ఎదురుచూస్తున్నట్టు తెలియజేశారు. భారత్–రష్యా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు పుతిన్ డిసెంబర్ 5–6 తేదీల్లో ఇండియాకు రానున్నారు. అమెరికా ప్రతీకార సుంకాల నేపథ్యంలో పుతిన్ ఇండియా పర్యటనకు రానుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల కాలంలో మోదీ, పుతిన్ రెండుసార్లు సమావేశమయ్యారు. కజాన్‌లో జూలైలో జరిగిన బ్రిక్స్ సదస్సులోనూ, చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులోనూ ఉభయనేతలు భేటీ అయ్యారు.

## సుప్రీంలో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

గ్రూప్ –1 ర్యాంకర్ల నియామకాలపై తెలంగాణ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేశారు బాధితులు. ఈ నేపథ్యంలో జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఇవాళ(మంగళవారం) విచారణ చేపట్టింది. హైకోర్టు డివిజన్ బెంచ్ మధ్యంతర తీర్పు ఇచ్చినందున ఈ దశలో తాము జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.


### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా
## నవీన్ యాదవ్..!

ఈ సమావేశంలో నవీన్ యాదవ్ వైపు సీఎం రేవంత్ రెడ్డి మొగ్గు చూపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో నుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు బొంతు రామ్మోహన్ జూబ్లీహిల్స్ అభ్యర్థిని కాంగ్రెస్ హై కమాండ్ నిర్ణయిస్తుందని బొంతు రామ్మోహన్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తాను పనిచేస్తానని ప్రకటించారు బొంతు రామ్మోహన్.
మరోవైపు.. జూమ్ సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ సెక్రటరీలు, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై చేసిన సర్వే రిపోర్టులు , అభ్యర్థుల సామాజిక అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. అయితే, రెండు పేర్లతో ఏఐసీసీకి సిఫారసు చేయాలని నేతలు నిర్ణయం తీసుకున్నారు.

## అడ్లూరి వ్యాఖ్యలపై స్పందించను

వెలువడిన నేపథ్యంలో పొన్నం స్పష్టత ఇచ్చారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమాం గౌడ్‌తో తనకు చర్చ జరిగిందని, ఆయన సూచనలు తానే అనుసరిస్తానని పొన్నం తెలిపారు. “పార్టీ ప్రయోజనాల కోసం అధ్యక్షుడు ఇచ్చిన మార్గదర్శకత్వాన్నే నేను పాటిస్తాను” అని అన్నారు. అడ్లూరి లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలపై తాను ఎలాంటి ప్రతిస్పందన ఇవ్వనని ఆయన స్పష్టం చేశారు.
ఇక, ఈ వివాదంపై కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం జోక్యం చేసుకుంది. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, అడ్లూరి లక్ష్మణ్‌తో మాట్లాడి, ఇరువురు నేతలు పరస్పర అవగాహనతో ముందుకు సాగాలని సూచించారు. పార్టీ ఐక్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించినట్లు సమాచారం. ఇక మరోవైపు అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ, “పొన్నం మాదిరిగా అహంకారంగా మాట్లాడటం నాకు రాదు” అని వ్యాఖ్యానించారు. పొన్నం తన వైఖరిని మార్చుకోవాలని, లేకపోతే దాని ఫలితాలు ఆయనే ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. పార్టీ లోపలి విభేదాలపై రెండు వర్గాల మధ్య చర్చలు జరుగుతున్నాయని, పరిస్థితిని సర్దుబాటు చేసే దిశగా పీసీసీ చీఫ్ చర్యలు ప్రారంభించారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# పీఎంఓ పేరిట మోసాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్



హైదరాబాద్, అక్టోబరు7 : ప్రధానమంత్రి కార్యాలయ అధికారిగా నటించి రామారావు అనే వ్యక్తి మోసాలకు పాల్పడ్డాడు. మోసాలు చేస్తున్న రామారావుపై సీబీఐ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ప్రధానమంత్రి కార్యాలయం ఇచ్చిన ఫిర్యాదుతో రామారావుపై సీబీఐ అధికారులు కేసు నమోదు చేశారు. పీఎంఓలో సీనియర్ అధికారిగా నటిస్తూ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోని ప్రభుత్వ అధికారులను బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నట్లు సీబీఐ అధికారులు గుర్తించారు.
టీటీడీలో సుప్రభాత దర్శనం కోసం సిఫార్సు లేఖ రాశాడు రామారావు. కర్ణాటకలోని రెవెన్యూ అధికారులకు కూడా లేఖ రాసి భూముల రికార్డులు కావాలని కోరాడు రామారావు. అలాగే, ప్రముఖ యూనివర్సిటీకి లేఖ రాసి అడ్మిషన్ కావాలని సిఫార్సు చేశాడు రామారావు. ఈ క్రమంలో పీఎంఓ కార్యాలయాన్ని సంప్రదించారు టీటీడీ అధికారులు. రామారావు పేరుతో డిప్యూటీ సెక్రటరీ ఎవరూ లేరని పీఎంవో స్పష్టం చేసింది. పీఎంవో అసిస్టెంట్ డైరెక్టర్ ఇచ్చిన ఫిర్యాదుపై సీబీఐ అధికారులు రామారావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## రూ. 10 కోట్లు ఎగ్గొట్టిన మాయగాడి ఇంటిపై జనం దాడి, ఇల్లు దహనం

నల్గొండ అక్టోబర్ 7: నమ్మిన జనానికి మాయమాటలు చెప్పి వాళ్ల దగ్గర సొమ్ములు అడ్డంగా దోచేసి, తీరా ఇవ్వమంటే, ఏళ్లకేళ్లు తిప్పించుకుంటూ నరకయాతన పాలు చేసిన ఓ మాయగాడికి అప్పిచ్చిన వాళ్లంతా కలిసి గుణపాఠం చెప్పారు. అందరి దగ్గరా రూ. 10 కోట్లకు పైగా ఎగ్గొట్టిన సదరు ఘరానా చీటర్ ఇంటి పై బాధితుల దాడి చేశారు. ప్రజల సొమ్ములతో సుందరంగా కట్టుకున్న భవంతిని దహనం చేసేందుకు ఉపక్రమించారు. ఇంటికి నిప్పంటించారు.నల్గొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి మండలంలోని పడమటి తండాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రజలకి వడ్డీల ఆశ చూపి రూ. 10 కోట్లకు పైగా దోచేసి, తీరా తిరిగి సొమ్ములివ్వమంటే, వాటిని ఎగ్గొట్టి తిరుగుతున్న బాలాజీ నాయక్ అనే వడ్డీ వ్యాపారి ఇంటిపై బాధితులు కక్ష కొద్దీ రెచ్చిపోయారు. ఇంటి అద్దాలు పగులగొట్టి, ఫర్నీచర్ ధ్వంసం చేసి తగలబెట్టారు. కోర్టుకు పోయి ఐపీ పెట్టి 300 మందికి డబ్బులు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న బాలాజీ నాయక్ ఇంటికి ఇవాళ ఉదయం పెద్ద ఎత్తున బాధితులు తరలి వచ్చి బాలాజీ నాయక్ ఇంటిపై దాడికి పాల్పడ్డారు.



# మంచి వైద్య సేవలు అందిస్తున్న బృందానికి ప్రత్యేక అభినందనలు

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
-రికార్డు స్థాయిలో పెద్దపెల్లి ఎం సి హెచ్ లో ప్రసవాలు
-ప్రభుత్వ ఆసుపత్రులలో గణనియంగా మెరుగైన వైద్య సేవలు
-పెద్దపల్లి ఎం.సి.హెచ్ ను సందర్శించి వైద్య బృందాన్ని అభినందించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ -07 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మంచి వైద్య సేవలు అందిస్తున్న సిబ్బందికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి పెద్దపల్లి ఎం.సి.హెచ్ ను సందర్శించి వైద్య బృందాన్ని అభినందించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపెల్లి జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో రికార్డు స్థాయిలో 250 ప్రసూతులు నిర్వహించినందుకుగాను లిజిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్షలి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్ ని మరియు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వాణి శ్రీ మరియు ఆసుపత్రి ఆర్ ఎం ఓ డా. విజయ్ కుమార్ లను, ఆసుపత్రి గైనకాలజిస్టులు, అనేస్తేటెస్టులు, పీడియాట్రిక్, రేడియాలజీ వైద్యులను, %నా% సిబ్బంది %ఒ% లేబర్ రూమ్ సిబ్బంది ని సన్మానం చేయడము జరిగింది.జిల్లా ఆసుపత్రి లో గతంలో డెలివరీ లు సరాసరి 147 ఉండగా సెప్టెంబర్ నెలలో అత్యధికంగా అల్ టైం రికార్డు స్థాయిలో 250 డెలివరీ లు జరిగినాయి. ఈ సంవత్సరము లోనే ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా 68 మంది నవ జాత శిశువు లకు చికిత్స అందించడం జరిగింది. గతం సరాసరి ఒపీ నెలకీ 12571 ఉండగా గత సంవత్సర కాలంలో క్రమంగా పెరిగి ఈ నెల 26730 కి చేరుకుంది. దీనిలో అధికంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడీయాట్రిక్స్, గైనాకలజీ, కంటికి సంబందించిన ఒపీ, చెవి ముక్కు గొంతు, డెంటల్ మరియు స్కిన్ ఒపీ లు రెట్టింపు మరియు కొన్ని విభాగలలో మూడు రేట్లు పెరిగాయి. గతంలో ఇన్ పేషెంట్ ఒక నెలకు సరాసరి 1142 ఉండగా ఈ సెప్టెంబర్ 2025 నెలలో 2280 మంది ఇన్ పేషెంట్ సర్వీస్ పొందారు. గతంలో ఆర్థోపెడిక్ సర్జరీలు సరాసరి నెలకు 12 మేజర్ 11 మైనర్ ఉండగా ఈ నెల 34 మేజర్ 27 మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. జనరల్ సర్జరీ గతంలో మేజర్ మరియు మైనర్ కలిపి 20 కాగా ఈ నెల 45 నిర్వహించారు. గతంలో కంటి శస్త్ర చికిత్సలు పెద్దపల్లి లో ఆపరేషన్ థియేటర్ లేనందున మన కంటి వైద్యులు పెద్దపల్లి జిల్లా పేషెంట్ లను కరీంనగర్




ఆసుపత్రి లో సర్జరీ చేసేవారు. ఈ సంఖ్య నెలకు 31 ఉండగా, నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ థియేటర్ వల్ల సెప్టెంబర్ 2025 గాను 229 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. గతంలో %జుచీ% మరియు డెంటల్ సర్జరీ లు నిర్వహించేవాళ్ళు కాదు. గత నెల 15 %జుచీ% ప్రొసీజర్స్ మరియు 529 డెంటల్ ప్రొసీజర్స్ నిర్వహించారు. గతంలో రక్త పరీక్షలు నెలకు 15595 సరాసరి చేసేవారు కాగా ఈ నెల 31014 రక్త పరీక్షలు నిర్వహించారు. గతంలో స్కానింగ్ సేవలు సరాసరి నెలకు 897 ఉండగా ఈ నెల 1960 స్కానింగ్ సేవలు చేశారు. గతంలో టిఫ్ఫా స్కానింగులు జరిగేవి కావు. గత నెల 123 టిఫ్ఫా స్కానింగ్ లు నిర్వహించారు. గతంలో 2 డి ఎకో సేవలు ఉండేవి కావు, ఇప్పుడు గత నెలలో 164 2డి ఎకో లు చేయడం జరిగింది. గతంలో ఫిజియోథెరపీ సేవలు నెలకు 126 కాగా గత నెల 678 మందికి ఫిజియోథెరపీ సేవలు చేయడం జరిగింది. కావున పెద్దపల్లి జిల్లా ప్రజలు ఇట్టి ఉచిత సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీధర్, డి ఎం అండ్ హెచ్ ఓ వాణిశ్రీ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -17 అక్షరం న్యూస్

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.మహాకవి వాల్మీకి జయంతి పురస్కరించుకొని మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. మహాకవి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి మహాకవి వాల్మీకి హైందవ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. లిరామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు మహాకవి వాల్మీకి రచించిన రామాయణం కారణంగానే మన దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వసుధైక కుటుంబం అనే భావన రామాయణంతో ముడిపడి ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. మహాకావ్యం రామాయణాన్ని రచించిన మహాకవి వాల్మీకి జయంతిని పండుగగా జరుపుకోవడం సంతోషకరమని అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం వక్తలు మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో



జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి , కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
-ఎన్నికల విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగించేలా శిక్షణ కార్యక్రమాలు
-నామినేషన్ల స్వీకరణ కు మండలాల్లో పటిష్ట ఏర్పాట్లు
-స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ -07 అక్షరం న్యూస్

నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లిస్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణులి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి స్థానిక సంస్థల ఎన్నికల సంబంధించి నామినేషన్ స్వీకరణ కు మండల కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో అవసరమైన మేర కౌంటర్ లు ఏర్పాటు చేసి సంబంధిత ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎన్నికల నిర్వహణలో సంపూర్ణ మద్దతు ఎంపీడీఓ, ఎంపీఓలకు అందించాలని అన్నారు. ప్రతి మండలం ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన మేర అధికారుల నియామకం పూర్తి చేయాలని అన్నారు.ఎన్నికల విధుల పట్ల అధికారులకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండేలా పటిష్ట శిక్షణ అందించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన, ఉప సంహరణ తర్వాత పోటీ అభ్యర్థుల ప్రకటన, వారికి గుర్తుల కేటాయింపు తదితర అంశాల పై పూర్తి శిక్షణ అందించాలని అన్నారు. మండలాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు అందరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వీస్ ఓటర్లకు, పీడి యాక్ట్



కింద అరెస్టైన వారికి, ఎన్నికల విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేయడం జరుగుతుందని, మన ఓటర్ జాబితా పరిధిలో పోస్టల్ బ్యాలెట్ జారీ చేయాల్సిన వారి పేర్లు రౌండాఫ్ చేసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలు, ఓటర్ జాబితా వివరాలు సంబంధిత పోటీ చేసే అభ్యర్థులకు సమాచారం అందించాలని అన్నారు. నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ర్యాలీ , ప్రచారాలు అనుమతి లేవని, అభ్యర్థి తో పాటు 3 మాత్రమే అనుమతించడం జరుగుతుందని అన్నారు.

ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రచారానికి అనుమతి మంజూరు చేయాలని, సౌండ్ సెట్, వాహనానికి ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాలని, ఎక్కడ కూడా పోటీదారులకు ఒకే రూట్ లో సమావేశాల ర్యాలీలో నిర్వహణకు అనుమతి జారీ చేయవద్దని అన్నారు.ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ఓట్ల కోసం కుల,మత విద్వేశాలు రెచ్చగొట్టకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. అధికారులు ఎన్నికల విధులను తమకు కేటాయించిన బుక్ లెట్ లోని నిబంధనల ప్రకారం పటిష్టంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య,పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి రూ. 40 లక్షలు మంజూరు.

## ఎమ్మెల్యే విజయరమణరావుకు గ్రామస్థుల కృతజ్ఞతలు

పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 07 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం పెద్దకల్వల శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన పునర్నిర్మాణం కోసం రూ. 40 లక్షలు మంజూరు చేయించినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. గ్రామస్థుల కోరిక మేరకు ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు నిధులను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఎలిగేడు మండలం శివపల్లిలో ఆయన నివాసంలో గ్రామస్థులకు ఎమ్మెల్యే మంజూరు పత్రం అందజేశారు. నిధులు మంజూరు చేపించిన ఎమ్మెల్యే విజయరమణారావుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారెంగుల రమేష్, మాజీ ఎంపీటీసీ ఉప్పు కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ అర్కుటి సంతోష్ యాదవ్, డాక్టర్ రమేష్, ఉప్పు సత్తి పటేల్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# జల్ జంగిల్ జమీన్‌కు ప్రతీక కొమురంభీం

- ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన గొప్ప మహనీయుడు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 7 అక్షరం న్యూస్

ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన కొమురం భీమ్ 'జల్-జంగిల్-జమీన్' నినాదానికి ప్రతీకగా నిలిచిపోయాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో కొమురంభీం వర్ధంతి సందర్భంగా కొమురంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో 1901లో గోండు కుటుంబంలో జన్మించిన కొమురంభీం తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జాహి రాజవంశానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గిరిజనోద్యమ నాయకుడిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నినదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నమయ్యాడని ఆయన పోరాటస్ఫూర్తి ఆదర్శమని అన్నారు.



# ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రస్థానం



పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 7 అక్షరం న్యూస్

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ గారు ఐక్యరాజ్యసమితి (%ఖఅ%ఒం చీఱశీఅం%) సర్వసభ్య సమావేశాలకు హాజరయ్యేందుకు నేడు హైదరాబాద్ నుంచి బయలుదేరారు. ప్రపంచ దేశాల ప్రతినిధులు పాల్గొనే ఈ ప్రతిష్టాత్మక వేదికపై భారతదేశం తరపున ఆయన ప్రాతినిధ్యం వహించనున్నారు.దేశ అభివృద్ధి, సమానత్వం, సామాజిక న్యాయం వంటి ప్రధాన అంశాలపై చర్చలు జరగనున్నాయి. ఈ సందర్భంగా వంశీకృష్ణ గారు వివిధ దేశాల ప్రతినిధులతో పరస్పర చర్చలు జరిపి, భారత దృక్పోణాన్ని వివరించనున్నారు. ప్రపంచ స్థాయి అభివృద్ధి కార్యక్రమాలు, విద్యా, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై ఆయన అభిప్రాయాలు తెలియజేయనున్నట్లు సమాచారం.ఇప్పటివరకు భారతదేశం తరపున చాలా తక్కువ మంది పార్లమెంట్ సభ్యులు మాత్రమే ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలకు హాజరయ్యారు. అలాంటి గౌరవప్రదమైన వేదికపై తెలంగాణకు ప్రాతినిధ్యం వహించడం పెద్దపల్లి ప్రజలకు గర్వకారణంగా భావిస్తున్నారు.

# ఆధ్యాత్మిక ప్రదాత వాల్మీకి


-ఆయన జీవితం.. అందరికీ ఆదర్శం




పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 07 అక్షరం న్యూస్

మానవ సమాజానికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించిన తొలి మహనీయుడు వాల్మీకి మహర్షి అని, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని వక్తలు కొనియాడారు. మంగళవారం వాల్మీకి యువజన సంఘం ఆధ్వర్యంలో "వాల్మీకి జయంతి" సందర్భంగా పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు మాట్లాడుతూ.. ప్రపంచం ఉన్నంత వరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందన్నారు. పట్టణంలో వాల్మీకి గుడి లేదని, దాని నిర్మాణం కోసం ఎమ్మెల్యే విజయరామణ రావు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జై.. శ్రీరామ్.. అనే నినాదం భారతదేశంలో కాకుండా ప్రపంచ దేశాల నోట పలికించిన ఘనత వాల్మీకి మహర్షికి దక్కుతుందన్నారు. హిందూ బంధువులందరూ ఈ వాల్మీకి మహర్షి జయంతిని ఒక పండుగలాగా జరుపుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతి, వర్ధంతి వేడుకలను సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సఫాయి కర్మచారి సంఘం పెద్దపల్లి సభ్యులు టాంక్ జైదేవ్(లడ్డు), ఘంటక్ ప్రవీణ్, బిడ్లాన్ కిరణ్, టాంక్ సుఖ్ దేవ్, మానుపాటి రవి, చిందలియా రాధే శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఇమ్మడిశెట్టి మోహన్ పటేల్ నియామకం



పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 07 అక్షరం న్యూస్

తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఇమ్మడిశెట్టి మోహన్ పటేల్ ఎంపికయ్యారని, ఈ మేరకు నియామక ఉత్తర్వులను జారీ చేసినట్లు తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనమాల ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లో తెలంగాణ మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ గారి అధ్యక్షతన జరిగిన పెద్దపెల్లి జిల్లా స్థాయి మున్నూరు కాపు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం బుచ్చయ్యపల్లి గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకులు ఇమ్మడిశెట్టి మోహన్ పటేల్ గారిని మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్, మరియు రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ గారు నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొనడం జరిగింది.

# పెద్దపల్లిలో మంత్రులకు ఘన స్వాగతం

అభివృద్ధి, స్థానిక ఎన్నికలపై చర్చ

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 7 అక్షరం న్యూస్

ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక %ఉ% పురావస్తు శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ, ట్రాన్స్‌జెండర్ సాధికారత శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు సోమవారం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు గారి నివాసానికి విచ్చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మంత్రులను ఘనంగా ఆహ్వానించి పూలమాలలతో సత్కరించారు. అనంతరం పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలపై మంత్రులతో విస్తృతంగా చర్చించారు.మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పెద్దపల్లి జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని మంత్రులను ఘనంగా ఆహ్వానించారు.



# న్యాయమూర్తులపై పని ఒత్తిడి !

మనదేశ జనాభాకు తగ్గట్లుగా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాల్సిన తక్షణ అసవరం ఉంది. ఇప్పటికే కేసుల సంఖ్యపెరుగుతోంది. ఒక్కో కేసుకు దశాబ్దాల సమయం పడుతోంది. న్యాయమూర్తులపై ఒత్తిడి పెరుగుతోంది. రోజువారీ కేసులకే సమయం సరిపోవడం లేదు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న మనదేశంలో సుప్రీంకోర్టుకు 34 మంది న్యాయమూర్తులు సరిపోతారా.. అనేది కీలక ప్రశ్న. ఇక హైకోర్టుల్లో 63 లక్షలకుపైగా, దిగువ కోర్టుల్లో దాదాపు ఐదు కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.
పెండింగ్ కేసులు కొండలా పేరుకుపోవడం ఆందోళనకరం. అత్యున్నత న్యాయస్థానం చరిత్రలోనే ఎన్నడూలేనంత అత్యధికంగా 88,417 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయం ఆలస్యం కావడమంటే న్యాయం జరగకపోవడమే అనేది ప్రతి ఒక్కరూ గ్రహించాలి. ఎందుకంటే అండర్ ట్రయల్ ఖైదీలు కేసులు తెమలక ఏళ్లుగా జైళ్లల్లో మగ్గుతున్నారు. న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కినా ఏళ్లతరబడి కేసులు తెమలడం లేదు. రాజకీయ కేసులు తప్ప క్రిమినల్ తదితర కేసులు తేల్చడం లేదు. ఈ క్రమంలో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాలి. సుప్రీం కోర్టు బెంచ్‌లను పెంచాల్సిన అవసరాన్ని గుర్తించాలి.
కోర్టుల్లో తగినంతమంది న్యాయమూర్తులను, సిబ్బందిని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. లోక్ అదాలత్‌లు లాంటివి నిర్వహించి ఇరుపక్షాలు అంగీకరించిన కేసులను పరిష్కరిస్తే కోర్టులపై ఒత్తిడి తగ్గుతుంది. తీర్పులకు సమయం నిర్దేశిరచాలనే వాదన కూడా వుంది. న్యాయస్థానాలకు పూర్తిస్థాయిలో సహకరించాల్సిన కేంద్రం అనేక సందర్భాల్లో అడ్డుపడటం, అడ్డగోలుగా విమర్శలు చేయడం పరిపాటిగా వుంది. న్యాయమూర్తుల నియామకానికి ప్రత్యేకంగా ఒక జ్యుడీషియల్ కమిషన్ ఉండాలన్న చర్చ చాలాకాలంగా వుంది. అయితే నేడు కొలీజియం వ్యవస్థ ఆ బాధ్యత నిర్వహిస్తోంది. కాని కేందప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం నియామకాలను తీవ్రంగా జాప్యం చేస్తోంది. ఏవో సాకులు చూపి తిరస్కరిస్తోంది. ఇంకొన్ని సందర్భాల్లో కొలీజియం, కేంద్ర న్యాయశాఖ మధ్య వివాదాస్పదం అవుతున్నవే వున్నాయి. భారత రాజ్యాంగం, పాలన, శాసన, న్యాయ వ్యవస్థల మధ్య స్పష్టమైన లక్ష్మణరేఖలను నిర్దేశించింది. పాలకులు వాటిని ఉల్లంఘించిన సందర్భాల్లోనే ఇటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. నాగరిక సమాజంలో సత్వర న్యాయం అందించడం వ్యవస్థ బాధ్యత. అందుకోసం సుప్రీంకోర్టు తీసుకుంటున్న చొరవకు కేంద్రం వీలైనంత తోడ్పాటు నందించాలి. అప్పుడే పెండింగ్‌కు అడ్డుకట్టపడటంతోపాటు సత్వర న్యాయం అందేందుకు అవకాశముంటుంది. ఎందుకంటే ఇటీవల హైదరాబాద్ జర్నలిస్టుల హౌజింగ్ సొసైటీ కేసులో దాదాపు 17 ఏళ్ల నిరీక్షణ తరవాత పరస్పర విరుద్ధ తీర్పులు వచ్చాయి. జస్టిస్ ఎన్‌వి రమణ ఇచ్చిన తీర్పుకు భిన్నంగా మళ్లీ తదుపరి సిజెఐ తీర్పు వచ్చింది. దీనిపై అప్పీల్‌కు వెళితే కేసును కొట్టివేశారు. ఇది సమాజంలో ఓ పేదవర్గాల కోసం ప్రభుత్వం అనుసరించి గృహ సంబంధ విషయం. దీంతో జర్నలిస్టులు రోడ్డున పడ్డారు. ఇందులోని మెరిట్స్‌ను గుర్తించక పోవడంతో జర్నలిస్టులు ఆందోళనకు కారణమయ్యింది. కేసులో ప్రభుత్వం కూడా గట్టిగా వాదనలు ఇవ్వలేకపోయింది. జర్నలిస్టులకు 17 ఏళ్ల క్రితం ఎందుకు ఇంటి స్థలాలు ఇవ్వాల్సి వచ్చిందో ధర్మాసనం ముందుంచ లేపోయింది. కేసు వేసిన వారు సైతం జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులను తెలుసు కోకుండా కోర్టుకు వెళ్లారు. ఇదంతా ఎందుకుంటే కేసు ఏదాదిలోనే తేలివుంటే సమస్య వచ్చేది కాదు. అప్పుడే ప్రభుత్వాలు తగిని నిర్ణయాలు తీసుకునే వీలుండేది. కేవలం కోర్టుల్లో దశాబ్దన్నరం కాలంగా నలిగిపోచి చివరకు అన్యాయం జరగడంతో తమ సమస్యలపై నిరాహార దీక్షలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం



లోపం కూడా ఉంది. అందుకే కేసులు సత్వరంగా పరిష్కారం కావాలంటే న్యాయమూర్తుల సంఖ్యను ఇప్పుడున్న దానికి కనీసం పదివంతులు పెంచాలి. అప్పుడు త్వరగా పరిష్కారం దక్కుతుంది. జైళ్లలో మగ్గుతున్న ఎందరికో ఊరట కలుగుతుంది. లేకుంటే కేసులు తేలకుండానే ట్రయల్ ఖైదీలు జైళ్లల్లో మగ్గాల్సి వస్తోంది. జాతీయ జ్యుడీషియల్ గ్రిడ్ ఇచ్చిన తాజా సమాచారం ప్రకారం 69,605 సివిల్, 18,887 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు 2020 వేసవి సెలవుల సమయంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రస్తుత సిజెఐ బిఆర్ గవారు వేసవి సెలవుల్లోనూ పాక్షికంగా పనిచేసే పద్ధతిని తీసుకొచ్చారు. కొల్‌కతా, మహారాష్ట్ర హైకోర్టుల్లో కేసుల పెండింగ్ అత్యధికంగా ఉంది. జనాభాతో పోల్చితే న్యాయమూర్తుల నిష్పత్తి ప్రపంచ వ్యాప్తంగా పరిశీలిస్తే మనదేశంలోనే అత్యంత తక్కువగా ఉండటం కేసుల పెండింగ్‌కు కారణమవుతోందన్న వాదన ఉంది. . అమెరికాలాంటి దేశాల్లో సగటున ప్రతి 10 లక్షల జనాభాకు 150 మంది వరకూ న్యాయమూర్తులుండగా, మన దేశంలో 21 మంది న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. కోర్టుల్లో కేసులు భారీగా పెరిగిపోవడానికి అనేక కారణాలున్నాయి. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ కేసులతో న్యాయస్థానాలపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. దేశంలో కార్పొరేట్, అవినీతి, నేరగ్రస్థ రాజకీయాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయి. చట్టసభల సభ్యుల్లో 45 శాతం మందికిపైగా క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాధాన్యతా క్రమంలో చట్ట సభల సభ్యులు, అధికారులపై కేసులను పరిష్కరించడం కూడా అత్యవసరం. ఇక ఇతర కారణాల విషయానికి వస్తే న్యాయవాదులు తరచూ వాయిదాలు కోరడం, స్థానికంగా పరిష్కరించదగినవి కూడా కోర్టులకు తీసుకురావడం తదితర కారణాల వల్ల అసంఖ్యాకంగా కేసులు పెరిగిపోతున్నాయి. రిటైర్డ్ న్యాయమూర్తుల సేవలు సివిల్ కేసుల విషయంలో వినియోగించుకుని సుదీర్ఘకాలంగా వాయిదాలున్న కేసుల సంగతి తేల్చాలనే సూచన ఉంది. ఏదేమయినా ఈ విషయంలో కేంద్రం ఇక ఎంతమాత్రం ఉపేక్షించకుండా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచి , కేసుల సత్వర పరిష్కారం కోసం ప్రయత్నం చేయాల్సి ఉంది.

# బంగారం ధరలు మరింత ప్రియం

## మళ్లీ పెరిగిన పది గ్రాములు ధర



హైదరాబాద్,అక్టోబర్7: బంగారం ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. పసిడి పరుగులు ఆగడం లేదు. ప్రతిరోజు సరికొత్త గరిష్టాలకు చేరుకుంటూ రికార్డులు నమోదు చేస్తోంది. తాజాగా బంగారం ధర మళ్లీ పెరిగింది. క్రమంగా రోజురోజుకు పెరుగుతూ లక్షన్నరకు చేరువగా పరుగులు తీస్తోంది. మంగళవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం రూ.1,23,850కి చేరుకుంది. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,11,500గా ఉంది. వెండి కిలో రూ.1,54,350కి చేరింది. సోమవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,23,460 ఉండగా.. మంగళవారం మరో రూ.390 పెరిగింది. కిలో వెండి ధర రూ.1,54,200 ఉండగా.. తాజాగా మరో రూ.150 పెరిగి రూ.1,54,350కి చేరింది. అమెరికా షట్‌డౌన్ కొనసాగడం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను ఈ ఏడాదిలో మరింత తగ్గిస్తుందనే అంచనాల నేపథ్యంలో ఇన్వెస్టర్ల తమ నిధులను బంగారం, వెండిపైకి మళ్లించడం ఈ పరిస్థితికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు. పండగల సీజన్ కావడం, అంతర్జాతీయంగా మార్కెట్ల అస్థిరత, డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి పతనం బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది బంగారం ధర మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు వెండి కూడా పరుగులు తీస్తోంది. వెండి కిలో రూ.2 లక్షలకు చేరే అవకాశం ఉందని ఇటీవల మార్కెట్ పండితులు అంచనా వేసిన సంగతి తెలిసిందే.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌కు భారీ షాక్

## కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు

## ఓటరు కార్డులు పంచడంపై కేసు నమోదు



**హైదరాబాద్,అక్టోబర్7**

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు అయ్యింది. మధురా నగర్ పోలీస్ స్టేషన్‌లో జూబ్లీహిల్స్ ఎన్నికల అధికారి రజినీకాంత్ రెడ్డి నవీన్ యాదవ్‌పై ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు నవీన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా నవీన్ యాదవ్ ఓటర్ కార్డులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. దీన్ని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యగా భావించిన ఎన్నికల సంఘం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నవీన్ యాదవ్ మీద బీఎన్ఎస్ 170, 171, 174తో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద కేసు నమోదు అయ్యింది. ఎన్నికల సంఘం నిబంధనల ఉల్లంఘనల మీద అధికారుల సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు అవ్వడం కాంగ్రెస్‌కు భారీ దెబ్బగా చెప్పుకొవచ్చు. నవీన్ యాదవ్‌ను జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా అనుకున్నట్లు రాజకీయా వర్గాల్లో వార్తలు కూడా వినిపించాయి. ఈ నేపథ్యంలో నవీన్ యాదవ్‌పై కేసు నమోదు అవ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే తాజాగా.. ఎన్నికల సంఘంకు ఎంపీ రఘునందన్ రావు, నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులు అందజేస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ జరిపిన ఎన్నికల సంఘం.. నవీన్ యాదవ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# 60కోట్ల మోసం కేసులో విచారణ

## ముంబై పోలీస్ విచారణకు శిల్పాశెట్టి

ముంబై,అక్టోబర్7: ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేసిన కేసులో నటి శిల్పాశెట్టి దంపతులు ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ కేసులో తాజాగా శిల్పాశెట్టిని ముంబయి పోలీసులు విచారించారు. 4 గంటల పాటు విచారించిన పోలీసులు ఆమె బ్యాంక్ స్టేట్‌మెంట్ వివరాలు, ఇతర ఖర్చుల గురించి ఆరాతీసినట్లు తెలుస్తోంది. కొన్ని కీలకమైన పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు కథనాలు వస్తున్నాయి. ఈ కేసు విషయంలో శిల్పాశెట్టి భర్త రాజ్‌కుంద్రాను కూడా ఇటీవల పోలీసులు విచారించారు. కొన్ని కంపెనీల్లో రూ.60కోట్లు పెట్టుబడులుగా పెట్టినట్లు ఆ సమయంలో ఆయన వెల్లడించారు. దీంతో ఈ నిధుల్ని నిజంగానే సంబంధిత కంపెనీలకు మళ్లించారా లేదా ఇతర వ్యక్తిగత ఖర్చులకు ఉపయోగించారా అనే దానిపైనా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులోభాగంగా శిల్పాను విచారించినట్లు తెలుస్తోంది. ఇక శిల్పా దంపతులు ఇటీవల థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లడానికి అనుమతి కోరుతూ బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా కోర్టు దాన్ని తిరస్కరించింది. ఈ కేసు విషయంలో స్పష్టత వచ్చేవరకూ విదేశాలకు వెళ్లడానికి వీల్లేదని పేర్కొంది.



# ఆప్ నేత కేజ్రీవాల్‌కు ఊరట

## ఢిల్లీ లోధి ఎస్టేట్‌లో టైప్ 7 బంగళా కేటాయింపు



న్యూఢిల్లీ,అక్టోబర్7: ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజీవ్రాల్‌కు కేంద్రం ఎట్టకేలకు అధికారిక నివాసం కేటాయించింది. ఇకపై 95, లోధి ఎస్టేట్‌లో టైప్ 7 బంగళాలో ఆయన ఉండనున్నారు. దిల్లీ ఎన్నికల్లో ఓటమి అనంతరం గత ఏడాది అక్టోబరులో ఆయన సీఎం అధికారిక నివాసాన్ని ఖాళీ చేసిన విషయం తెలిసిందే. అయితే.. దిల్లీలో మాజీ ముఖ్యమంత్రులకు ప్రభుత్వ వసతి కేటాయించే నిబంధన లేదు. దీంతో ఆయన ఆప్ రాజ్యసభ ఎంపీ అశోక్ మిత్తల్‌కు కేటాయించిన లుటియన్స్‌లోని ఫిరోజ్‌షా రోడ్డులో ఉన్న 5వ నంబరు బంగళాలో తాత్కాలికంగా ఉంటున్నారు.
ఈక్రమంలోనే గుర్తింపుపొందిన జాతీయ పార్టీ అధ్యక్షుడిగా కేజీవ్రాల్ కు తగిన నివాసం కేటాయించాలంటూ ఆప్ న్యాయపోరాటం చేసింది. దిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు కేంద్రం నూతన బంగళాను కేటాయించింది. బీఎస్పీ అధినేత్రి మాయావతి గతంలో నివసించిన 35, లోధి ఎస్టేట్‌లోని బంగళాను ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆప్ కోరింది. కానీ, దాన్ని జులైలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీకి కేటాయించింది. కేజీవ్రాల్‌కు ఇప్పుడు కొత్తగా కేటాయించిన ఇంట్లో గతంలో భాజపా నేత, జాతీయ మైనారిటీ కమిషన్ మాజీ ఛైర్మన్ ఇక్బాల్ సింగ్ లాల్‌పుర ఉండేవారు.నూతన నివాసాన్ని కేజీవ్రాల్ దంపతులు ఇప్పటికే పరిశీలించినట్లు సమాచారం. పక్కనే ఉన్న 97వ భవనంలో ప్రస్తుతం కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ ఉంటున్నారు. ఇదిలాఉండగా.. సీఎంగా ఉన్నప్పుడు సివిల్ లైన్స్ ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్డులోని ఆరో నంబరు బంగళాను కేజీవ్రాల్ అధికార నివాసంగా ఉపయోగించేవారు. ఆ సమయంలో దానికి అనేక హంగులు చేసి పునర్నిర్మించారు. ఇందులో ఎంతో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ.. 'శీష్ మహల్ (అద్దాల మేడ)'గా భాజపా విమర్శలు గుప్పించింది. ఎన్నికల్లో ప్రచారాస్త్రంగా మలచుకుంది. ఇప్పుడు ఈ భవనాన్ని ప్రభుత్వ గెస్ట్‌హౌస్‌గా మార్చాలని దిల్లీ లోని భాజపా ప్రభుత్వం యోచిస్తోంది.

# రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసు

## తెలుగు రాష్ట్రాల్లో ఐటి సోదాలు

హైదరాబాద్,అక్టోబర్7: తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఐటీ సోదాలు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణలోని 25 చోట్ల అధికారులు తనిఖీలు చేపట్టారు. రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసులో హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో పలు ట్రేడింగ్ కంపెనీలు భారీగా నగదు లావాదేవీలు జరిపినట్లు అధికారులు చెబుతున్నారు. 2024 ఎన్నికల సమయంలోనూ భారీగా నగదు విత్‌డ్రా చేసినట్లు ఐటీ శాఖ గుర్తించింది. పలు ట్రేడింగ్ కంపెనీలు పౌరసరఫరాల శాఖ నుంచి అనుమతులు పొంది పప్పు దినుసులు సరఫరా చేయకపోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలోనూ విశాఖపట్నంలో హిందుస్థాన్ ట్రేడర్స్, కర్నూలుల వీకేర్ గ్రూప్‌లో సోదాలు జరిగాయి.

# ఖమ్మం పరిశుభ్రత బాధ్యత ప్రజలదే

## నగరాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుదాం

## ప్రజలకు మంత్రి తుమ్మల సూచన



ఖమ్మం,అక్టోబర్7: ఖమ్మం నగరాన్ని అందంగా తీర్చి దిదద్దడంతో పాటు, పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని, అందుకు ప్రజలు కూడా సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నగరంలో రోడ్లు, డ్రైనేజీలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం పట్టణం గతంలో చిన్న పంచాయతీగా ఉండేది, కేవలం 4 వేల జనాభా మాత్రమే ఉండేవాళ్లు అన్నారు. ఇక, మీ డివిజన్లను మీరే పరిశుభ్రంగా ఉంచుకోవాలి, డివిజన్ కు కావలసిన మౌలిక సదుపాయాలు కమిషనర్ అభిషేక్ అగస్త్యను సంప్రదించండి అని సూచించారు. మన కార్పొరేషన్ ను చూసి ఇతర ప్రాంతాలు నేర్చుకునేలా ఉండాలి అన్నారు. నగరం ప్రశాంతమైన వాతావరణం ఉండాలి, కక్ష్యలకు, కార్పణ్యాలకు దూరంగా ఉండాలని మంత్రి తుమ్మల కోరారు. అయితే, ఉన్నతమైన చదువులు చదివితే ఆ కుటుంబం పేదరికాన్ని వీడుతుంది అని మంత్రి నాగేశ్వరరావు తెలిపారు. నగర వాసులకు హైదరాబాద్, అమెరికా కంటే మంచి చదువు ఖమ్మం నగరానికి వస్తుంది అని భరోసా ఇచ్చారు. పోలీసులకు సూచించా పార్టీల పరంగా పోలీసులు ఎవరి పైనా కేసులు పెట్టొద్దని.. అలాగే, రోడ్ల వెడల్పు కోసం నాయకుల ఇండ్ల అయినా కొంత తీసుకోక తప్పదు అన్నారు. బైపాస్ రోడ్డు వేసినప్పుడు నన్ను తిట్టుకున్నారు, ఇప్పుడు బైపాస్ రోడ్డు కూడా జామ్ అవుతుంది.. ఇంకా రెండు మూడు వందల కోట్ల రూపాయలు సీఎం రేవంత్ రెడ్డినీ అడిగి తీసుకుని వస్తాను.. గుడిసెల్లో బ్రతికే పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. పేదలకు మంచి చేసే విధంగా రాజకీయం ఉండాలి, ఇబ్బంది పెట్టే విధంగా ఉండకూడదని తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

# పిసి ఘోష్ కమిషన్‌పై విచారణ

## 12వతేదీకి వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్,అక్టోబర్ 7: కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే నెల 12వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా హైకోర్టు ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టకూడదని కేసీఆర్, హరీశ్ తమ పిటిషన్లలో వాదించారు. ఆ నివేదికను పూర్తిగా రాజకీయ ఉద్దేశ్యాలతో రూపొందించారని, దాని ఆధారంగా చర్యలు తీసుకోవడం చట్టపరంగా సరైంది కాదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టంగా ఆదేశించింది. కమిషన్ తరఫున లాయర్ నిరంజన్ రెడ్డి ఈ విచారణ సందర్భంగా కౌంటర్ అఫిడవిట్ సమర్పించకపోవడంపై క్షమాపణలు కోరారు. కొన్ని వివరాలు సేకరించడంలో ఆలస్యం జరిగిందని, త్వరలోనే సమగ్రమైన కౌంటర్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆయన వివరణను అంగీకరించి, తదుపరి విచారణ తేదీని నిర్ణయించింది. ఇక ఇదే కేసులో మాజీ ముఖ్య కార్యదర్శి శైలేంద్ర కుమార్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై కూడా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. కమిషన్ నివేదికలో తమ పేర్లు ప్రస్తావించబడిన నేపథ్యంలో ప్రభుత్వం తమపై చర్యలు తీసుకోకుండా ఉండాలని వారు కోర్టును ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సీబీఐకి పంపిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు, ఆ నివేదిక ఆధారంగా నేరుగా చర్యలు చేపట్టకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. సీబీఐ తన స్వతంత్ర విచారణను చట్టపరమైన విధానాల ప్రకారం కొనసాగించవచ్చని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణ వచ్చే నెల 12న జరగనుంది. అప్పటి వరకు కమిషన్ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ సీఎస్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌లపై ఎటువంటి చర్యలు తీసుకోరాదని హైకోర్టు స్పష్టం చేసింది.

# న్యాయవ్యవస్థపై మతోన్మాదుల దాడిన ఖండించాలి




## సిజెఐ గవాయ్ దాడి ఘటన న్యాయవావస్థను దెబ్బతీసే కుట్ర
## దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి
## సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి: కంచర్ల జమలయ్య
## సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ అక్టోబర్ 07/ అక్షరం న్యూస్:**
భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై మతోన్మాద ముసుగులో ఉన్న న్యాయవాది జరిపిన దాడి ప్రజాస్వామ్య పునాదులపై జరిగిన దాడి అని, ఈ దాడిని భారతీయ సమాజం ముక్తకంఠంతో ఖండించాలనీ సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య అన్నారు. సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ న్యాయస్థానంలో జరిగిన దాడిని నిరసిస్తూ సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పోస్టాఫీసు సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని, న్యాయవ్యవస్థకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేశ న్యాయవ్యవస్థకు ప్రతీక అని, ఆయనపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్య పునాదులపై దాడి చేయడమేనని, ఇలాంటి సంఘటనలు న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీస్తాయని అన్నారు. ప్రభుత్వం తక్షణం దాడి వెనుక ఉన్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం చెప్పే గొంతుకలను బెదిరించడం, దాడులకు పాల్పడటం సరైంది కాదని, న్యాయవాదులకు, న్యాయమూర్తులకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వానిదేనని, జరిగిన సంఘటనపై ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో గనిగళ్ల వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, జిల్లా సమితి సభ్యులు కె రత్నకుమారి, గొనె మని, నాయకులు మర్రి గోపి, మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, షహీన్, పుట్టి భాగ్యలక్ష్మి, కైసర్, కత్తెర రాములు, కె ధర్మరాజు, గొనె సురేష్, గుత్తుల శ్రీనివాస్, బాదావత్ రంజీ, మండల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్ జన్మదిన వేడుకలు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
స్థానిక గోదావరిఖని చౌరస్తాలో రామగుండము ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు జన్మదిన వేడుకల్లో వారికి శాలువాలు కప్పి జన్మదిన కేకును వారి చేతుల మీదుగా కట్ చేసి అనంతరం క్రేన్ సహాయంతో గజమాల తో సత్కరించారు. రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఆశీస్సులు వారిపై ఎల్లవేళలా ఉండాలి అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి కాలువ లింగస్వామి ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# రాజయ్యను ఎర్రగడ్డపిచ్చా ఆస్పత్రికి పంపిస్తాం



## కడియంపై నిరాధారణ ఆరోపణలు చేస్తే ఉపేక్షించం.. ఖబడ్డార్ రాజయ్య జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), అక్టోబరు 07:**
స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గం సంపూర్ణాభివృద్ధి కోసం అంకిత భావంతో కృషి చేసు న్న కడియం శ్రీహరిపై నిరాధారణ ఆరోపణలు చేస్తే ఉపేక్షించం.. ఖబడ్డార్ రాజయ్య. ఇక నుండయిన నోరు అదుపులో పెట కొని మాట్లాడు.. అంటూ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు మండిపడ్డారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డితో కలిసి మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇరువురు మాట్లాడారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేకనే మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మతి భ్రమించి మాట్లాడుతున్నాడని. ఆయనను ఎర్రగడ్డ పిచ్చాస్పత్రికి పంపిస్తేనే తిక్క కుదురుతుందని ఎద్దేవ చేశారు. నియోజకవర్గలో బీఆర్ఎస్ కు నామరూపాలు లేకుండా చేసి స్థానిక ఎన్నికలలో అన్ని జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్లను కైవసం చేస కొని కాంగ్రెస్ సత్తాను చూపిస్తామని. అందుకు తట్టుకునే శక్తి ఉందా.. అని రాజయ్యకు సవాల్ విసిరారు. కడియం శ్రీహరి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులైన మండలంలోని శివాజీనగర్. మల్లంపల్లి గ్రామాలకు చెందిన 30 కుటు%శీ%బాలు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరగా, వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, ఎండి. బాషుమియా, గాదె మహేందర్ రెడ్డి, నామాల బుచ్చయ్య, పోకల శివకుమార్. కడారి రవి, శ్రావణ్ కుమార్, గడ్డమీది కిరణ్ కుమార్ గౌడ్, కొలిపాక మల్లేష్, రంగోజు ఈశ్వరయ్య, వడ్లకొండ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజ్ రాష్ట్ర నాయకత్వం ఆదేశిస్తే జెడ్పిటిసిగా పోటీ చేస్తా

## కాంగ్రెస్ జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్



**కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 07/అక్షరం న్యూస్:**
ముదిరాజ్ రాష్ట్ర నాయకత్వం ఆదేశిస్తే ఇల్లందకుంట జెడ్పిటిసి గా పోటీ చేస్తానని కాంగ్రెస్ జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా బండి మల్లేష్ మీడియాతో మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ముదిరాజ్ లు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తూ ఉన్నానని, గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎంత ఇబ్బందులకు గురిచేసిన కానీ పార్టీ కండువా మార్చకుండా మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ ని మండలంలో బలోపేతం చేయడంలో నా వంతు కృషి చేశానని, మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ లను ఏకం చేసి అన్ని మండల కమిటీలు, గ్రామ కమిటీలను వేసి పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు. మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ ఫిషర్మెన్ కమిటీలను గడిచిన రెండు సంవత్సరాల కాలంలో గ్రామస్థాయిలో తీసుకెళ్లి ఫిషర్ మెన్ కమిటీలను బలోపేతం చేశానని రాష్ట్ర నాయకత్వం జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేయాలని అవకాశం కల్పిస్తే పోటీ చేసి అధిక మెజార్టీతో గెలిచి రాష్ట్ర కమిటీకి బహుమతిగా అందిస్తానని ఆయన అన్నారు.

# పోలీసుల ఆకస్మిక తనిఖీలు ఇబ్బంది పడ్డ ఎన్ టి పి సి ఉద్యోగులు..



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ లో పనిచేసే ఉద్యోగులు విధులకు హాజరుకావడానికి మంగళవారం ఉదయం ప్లాంట్ కు వెళ్తుండగా, ప్లాంట్ సమీపంలో ఎన్టిపిసి పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తమ డ్యూటీ కి సమయం మించిపోతుందని పంచ్ పడదని చెప్పినప్పటికీ వారు వినలేదని ఉద్యోగులు తెలిపారు. తనిఖీలు నిర్వహిస్తుండగా పెద్ద ఎత్తున ఉద్యోగులు రోడ్డుపై నిలిచిపోయారు. దీంతో సమాచారం అందుకున్న ఎన్టిపిసి ఎజిఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సిగ్ధర్ వచ్చి పోలీసులకు వివరాలు తెలిపారు. సమయం మించిపోతే ఇన్ పంచ్ పడదని తర్వాత సాయంత్రం చేసుకోవచ్చని సూచించారు. దక్షిణ భారతదేశంలో విద్యుత్ అందించే ఎన్టిపిసి రామగుండంలో సమయానికి ఉద్యోగులు రాకపోతే విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం కలుగుతుందని కూడా చెప్పారు. ఈ విషయంలో పోలీసులు తాము గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఈ తనిఖీ నిర్వహిస్తున్నామని వివరించారు. దీంతో ఉద్యోగుల సంఘం నాయకులు ఉద్యోగులు అధికారులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం మధ్యాహ్నం ఉన్నత అధికారులు, గుర్తింపు యూనియన్ నాయకులు అధికారుల సంఘం నాయకులు రామగుండం పోలీస్ కమిషనర్ ను కలిసారు. పరిస్థితి వివరించారు దీంతో ఆయన సానుకూలంగా స్పందించారని తెలిసింది. డ్యూటీ నుంచి వచ్చే సమయంలో తనిఖీలు నిర్వహించుకోవాలని లేదా ఇతర సమయాల్లో నిర్వహించుకోవాలని కూడా సూచించారు. అనంతరం ఎసిపికి కూడా వారు ఈ సంఘటన వివరాలు తెలిపారు. ఇదిలా ఉండగా గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ దృశ్య తాము యధావిధి గానే తనిఖీలు నిర్వహించామని ఎన్టిపిసి పోలీసులు తెలిపారు.



# నూతన పదవి బాధ్యతలు చేపట్టిన అధికారికి సన్మానం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 07 అక్షరం న్యూస్:**
అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్ట్ నూతన మేనేజర్‌గా హస్తి పెంచలయ్య, రక్షణ అధికారిగా కటకం కమలాకర్ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగామంగళవారం ఆర్జి–3 ఐఎన్టియుసి అసిస్టెంట్ ఫీట్ సెక్రటరీ తేజావత్ సర్వన్ ఆధ్వర్యంలో పూల గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి ఆర్జీ–3 ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి, జీఎం కమిటీ మెంబర్ సాయి కృష్ణ, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ బత్తుల రమేష్ ప్రధాన అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఓవర్‌మన్ పిట్టల వెంకటేష్, ఐఎన్టియుసి నాయకులు ఎండి జుబేర్, నరేందర్, సతీశ్, ప్రేమ్ కుమార్, గూగులోత్ శ్రీను, రవి యాదవ్, మహేందర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నవజాత శిశు మరణాలను తగ్గించేందుకు ఆశా వర్కర్లదే కీలక పాత్ర

## ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమంలో పాల్గొన్న డీ.ఎం.హెచ్.ఓ డా. ఎస్.జయలక్ష్మి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చంద్రుగుండ/ అక్టోబర్ 07/ అక్షరం న్యూస్**

జిల్లాలో నవజాత శిశు మరణాలను తగ్గించేందుకు ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించాలనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్. జయలక్ష్మి సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగుండ మండలం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా.ఎస్. జయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో నవజాత శిశు మరణాల తగ్గించడానికి ఆశా వర్కర్లు ప్రతి గర్భవతిని త్వరితంగా నమోదు చేయాలని, అలాగే ప్రతి గర్భవతికి తప్పనిసరిగా నాలుగు ప్రసవ ముందస్తు తనిఖీలు హెచ్. పి.ఎల్సి పరీక్ష చేయించాలన్నారు. ఇది వైద్యాధికారులు మరియు ఫ్రంట్‌లైన్ వర్కర్లు కలిసి నిర్వహించాల్సిన బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రస్తుత కాలంలో వెక్టర్ వ్యాధులు (దోమల ద్వారా వచ్చే వ్యాధులు) పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతి గ్రామంలో డ్రై డే నిర్వహించాలనీ, ప్రజల్లో జాగ్రత్తలు, అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో వైద్య అధికారి డా. ప్రియాంక మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# జస్టిస్ గవాయి పై జరిగిన దాడి ... భారత రాజ్యాంగంపై దాడి

## జస్టిస్ గవాయిపై దాడి చేసిన వారిపై దేశద్రోహం కేసు పెట్టాలి : బహుజన సంఘాలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 07/అక్షరం న్యూస్**



భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై దాడికి పాల్పడిన వ్యక్తిపై దేశ ద్రోహం కేసు పెట్టాలని వక్తలు డిమాండ్ చేశారు. బహుజన సంఘాల కన్వీనర్ తాండ్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొత్తగూడెం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా హాజరైన వక్తలు మాట్లాడుతూ జస్టిస్ గవాయి పై జరిగిన దాడి భారతదేశ 140 కోట్ల మంది ప్రజలపై మరియు భారత రాజ్యాంగంపై దాడి అని కావాలని ప్రధాన న్యాయమూర్తి పై దాడికి కుట్రచేశారని ఒకవేళ ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో పౌర సమాజం ఏకధాటి పైకి వచ్చి రాజ్యాంగాన్ని రాజ్యాంగ శక్తులను రక్షించుకుంటామని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ బాలశౌరి, జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుసపాటి శ్రీనివాస్, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా రమేష్ ,కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు లోగాని శ్రీనివాస్ , సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ ప్రధాన కార్యదర్శి అంతోటినాగేశ్వరరావు, ఐ ఎల్ పి ఏ అధ్యక్షులు గోపికృష్ణ , పౌర హక్కుల సంఘం నాయకులు ఉపేందర్ ,మారుపాక రమేష్, సాదిక్ పాషా, అడ్వకేట్లు భానుప్రియ, షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్, న్యూ డెమోక్రసీ జిల్లా సెక్రెటరీ గౌని నాగేశ్వరరావు, ఐఎఫ్ టియు జిల్లా కార్యదర్శి సంజీవ్ ,బీసీ నాయకులు బండి రాజు గౌడ్, ప్రభాకర్ ,అంకినీడు ప్రసాద్, మహిళా నాయకులు మేదిని లక్ష్మి, దంసలపూడి భాస్కర్,బామ్ సేఫ్ నాయకులు సాగర్,బండి పల్లి కిరణ్,శివ,కొప్పుల రమేష్,సురేందర్ పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి నిత్యం పూజనీయుడు ఆకుల మహేందర్




**ఓదెల/ పెద్దపల్లి. అక్టోబర్ 07 (అక్షరం న్యూస్)**

ఓదెల మండల కేంద్రంలో సీతారామచంద్ర స్వామి ఆలయంలో వాల్మీకి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓదెల మాజి సర్పంచ్.ఆకుల మహేందర్ పాల్గొన్నారు సందర్భంగా వాల్మీకి. చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాట్లాడుతూకృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనే సత్యాన్ని నిరూపించిన మహానుభావుడు వాల్మీకి మహర్షి, జన్మతః బోయవాడైన గురువు ఉపదేశం ఆయనను తరతరాలుగా లోకమంతా గౌరవించి పూజనీయ స్థానంలో నిలబెట్టింది. అందుకనే మన సాంప్రదాయాలలో తల్లి, తండ్రి, గురువు, దైవం అన్నారు సకల మానవాళికి ధర్మాన్ని సంపూర్ణంగా ఆచరించి చూపించిన శ్రీరాముని చరిత్రను 24 వేల శ్లోకాలతో రామాయణము గా మనకు అందించిన మహానుభావుడైన వాల్మీకి మహర్షి మన అందరికీ నిత్య పూజనీయుడు, స్మరణీయుడు అట్టి మహానుభావుని జయంతి ఉత్సవాన్ని శ్రీ వాల్మీకి జయంతిగా. జరుపుకోవడం ఎంతో గర్వకారణం అని అన్నారు కార్యక్రమంలోఓదెల వాల్మీకి బోయ కుల సంఘం అధ్యక్షులు బోగె సదానందం కుల సంఘం మాజీ అధ్యక్షుడు బోగె శంకర్ బాబు మల్లికార్జున స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్త కనికి రెడ్డిసతీష్ కుల సంఘం సభ్యులు మీనుగు రమేష్, బోగే కుమార్, మండల రాజు బోగె శ్రీనివాస్, బోగె కుమార్ మండల శ్రీను, సోగల నవీన్ కుడుదల సతీష్, మీనుగు రాకేష్ ఓదెల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి వ్యతిరేక చర్యలు చేస్తే ఉపేక్షించేదే లేదు



**-జిల్లా నాయకులు పల్లె సదానందం మచ్చగిరి రాము**

**- స్థానిక సంస్థ ఎన్నికల సన్నాహక సమావేశం**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 7 అక్షరం న్యూస్:**

పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ సూచన మేరకే పని చేయాలని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకి పాల్పడితే చర్యలు తప్పవని బిజెపి పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము అన్నారు. మంగళవారం రామగిరి మండలంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపెల్లి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము సీనియర్ నాయకులు మట్ట శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ సూచన మేరకే పని చేయాలని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకి పాల్పడితే చర్యలు తప్పవు అన్నారు. మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు మరియు జడ్పిటిసి స్థానానికి కార్యకర్తల నుండి అభ్యర్థనలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకి కొన్ని సూచనలు చేస్తూ రానున్నది బిజెపి ప్రభుత్వమేనని గ్రామ గ్రామాన బిజెపి చాప కింది నీరు లాగా చేరిందని ప్రజలు బీజేపీ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదిస్తారని వారు ఆశభావం వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విరక్తి చెందారని ఈ ప్రభుత్వానికి నూకలు చెల్లె రోజు దగ్గర్లో ఉందని అన్నారు. కార్యకర్తలందరూ బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కలిసికట్టుగా పనిచేస్తే విజయం మనదే అని వారు అన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించిన పథకాలు ఉచిత రేషన్ బియ్యం గ్రామపంచాయతీల అభివృద్ధి జీఎస్టీ రేట్లు తగ్గింపు, దేశ భద్రత లాంటి అనేక కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని. మండలానికి సంబంధించిన రామగిరి కిల్లా రోప్ వే కి కూడా కేంద్రమే నిధులు కేటాయించిందని మండల ప్రజలందరికీ తెలియపరచాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పొన్నం సదానందం,పిండి సదానందం మండల ప్రధాన కార్యదర్శులు తొట్ల రాజు, మద్దూరి సాగర్, ఉపాధ్యక్షులు నాంసాని మహేష్,పిడుగు రాజు, కార్యదర్శులు కొత్త కమలాకర్,బత్తిని శివకుమార్, పట్టణ అధ్యక్షుడు శివ, మహిళా మోర్చా నాయకురాలు రోడ్డ వరలక్ష్మి, ఓబీసీ అధ్యక్షుడు మైదం సందీప్, ఎస్సీ మోర్చా అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతిపై ఉత్తర ప్రభావం.!

**ఆక్రమణ నా, లేక ఆధునికతనా ?**

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) అక్షరం న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 07**

**(మహమ్మద్ యూసుఫ్ అలీ)**



బతుకమ్మ హడావిడి ముగిసింది, సంబరాలు సద్దుమణిగాయి.జనాలు వారి వారి పనుల్లో నిమగ్నమైపోయారు. అంతా సజావుగా సాగినట్లు కనిపించినా.. ఎక్కడో ఓ మూల మన సంస్కృతి ఇలా మారుతుంది ఎంటబ్బా అనే ఓ వేదన కలిగింది. పండుగ రోజులన్నీ నిశితంగా గమనిస్తే.. బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో అనే పాటలకు ధీటుగా దాండియా' కనబడింది. హైదరాబాద్ పట్టణం లో బతుకమ్మ పాటల కంటే ఎక్కువ దాండియానే అగ్ర స్థానంగా నిలిచింది. నవరాత్రి వేళ నగరంలోని ప్రతి మూలలో రంగురంగుల దుస్తులు, కర్రల ధంకాలు, గరబా రాగాలు వినిపించాయి. ఇది చూడటానికి అందంగా అనిపించినా, మనసులో అయ్యో మన కల్చర్ మన సాంప్రదాయాల భవిష్యత్తు ఎటు పోతుంది ఇలా మారుతుందేమీటీ అనే ప్రశ్న సహజంగా లేస్తుంది. గ్రామల్లో ఎక్కువ శాతం తెలంగాణ సంస్కృతి వెల్లి విరిసిందని చెప్పుకోవచ్చు. ఒకప్పుడు గుజరాతీ , రాజస్తాని సమాజానికి పరిమితమైన ఈ దాండియా నృత్యాలు ఇప్పుడు తెలంగాణ పట్టణ ప్రాంతాల్లోను విస్తరించి, ప్రతి ఆఫీసు, కాలేజ్, గేటెడ్ కమ్యూనిటీ శోభను పెంచుతున్నాయి. సోషల్ మీడియా ప్రభావం, ఫ్యాషన్ ప్రభావంతో యువత ఈ సంస్కృతీకి మరింత దగ్గరవుతోంది. ఇది మన సంస్కృతి పైన ఆక్రమణనా, లేక ఆధునికతనా? అర్థం చేసుకోవడం కొంత కష్టమే. ఇతర రాష్ట్రాల పండుగలు తెలంగాణలో విస్తరించటాన్ని కొంత మంది స్థానిక సంప్రదాయాలపై ప్రభావంగా, లేదా "సంస్కృతి ఆక్రమణ"గా భావిస్తుంటే మరికొందరు విశాలంగా అన్నీ మన వారివే అంటూ సరి పెట్టుకోవడం కూడ చూడవచ్చు. ఈ నేపథ్యం లో బతుకమ్మ పండుగను ప్రత్యేకంగా ప్రస్తావించాలి. అదే మన తెలంగాణా ఆత్మబతుకమ్మ. తెలంగాణ మహిళల కోసం ఉపాధి, ప్రకృతి, సమాజం భద్రత, మహిళా ఐక్యతకు ప్రతీకగా, స్త్రీశక్తి సామూహికతను, ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యంగా నిలుస్తుంది. అన్ని వర్గాల మహిళలూ బతుకమ్మ పాటల్లో కష్టసుఖాలు, అనుభూతులు,పంచుకోవడం మన రాష్ట్ర చరిత్ర కు ప్రతిబింబాలు. ఈ ప్రక్రియ దశాబ్దాలుగా తెలంగాణ కుల తాండవాన్నిదూరం చేసి సామాజిక ఐక్యతను ఛాటి చెప్పే ఉదాహరణ. ఇంత గోప్ప మహోన్నత స్థానం కలిగిన ఈ పండుగ విశేషాలను, ప్రాముఖ్యతను, యువతకు చేర వేయాలి. పర రాష్ట్ర పండుగలు వారి ఆచారాలు దాండియా నృత్యాలు, కొత్త ఉత్సవాలు మన సంస్కృతిని ప్రభావితం చేయకుండా, బతుకమ్మ వంటి పండుగల విలువలను పాఠశాలల్లో సాంస్కృతిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. నూతన తరం లో అవగాహన కలిగించాలి. అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర పండుగలను,ఆచారాలను ,ఉత్సవాలను మాత్రమే అధికారికంగా ఘనంగా నిర్వహించాలి. కొత్త సంస్కృతుల్ని పూర్తిగా తిరస్కరించాల్సిన అవసరం లేదు. కానీ, తెలంగాణ ఆత్మను గుర్తించి, ఆధునికతను సమతుల్యం చేసుకుంటే ,అది నిజమైన సంస్కృతి పరిరక్షణ అవుతుంది. ఒకరిని కించపరచడం ఉద్దేశ్యం కాదు, కానీ మన ఆత్మ గౌరవాన్ని,రాష్ట్ర సంప్రదాయాల్ని కాపాడుకునే ప్రయత్నం. బతుకమ్మ పండుగ బాటలో, సామరస్యమే ముఖ్య విధిగా సాగుతూ మన రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలి- శ్రీనివాస్



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 07(అక్షరం న్యూస్)**

మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలి అని కారంగుల శ్రీనివాస్ పిలుపునిచ్చాడు ఓదెల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కారణంగా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కారంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు ప్రతి కార్యకర్త ఒక సైనికుడి లాగా పని చేయాలని సూచించారువచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే దిశగా అత్యధిక స్థానాల్లో ఎంపీటీసీలు, జడ్పిటిసిని గెలిపించుకోవడానికి ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు కష్టపడాలని అన్నారు ప్రజలు, భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ఎంపీటీసీగా, జడ్పిటిసిగా గెలిపించడానికి సిద్ధంగా ఉన్న తరుణంలో, మనం మరింత కష్టపడుతూ ప్రజల మన్ననలు పొంది అత్యధిక స్థానాల్లో ఎంపీటీసీ స్థానాలను, జడ్పిటిసి స్థానాన్ని రాష్ట్ర పార్టీకి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో తీర్థాల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శులు మెరుగు సారంగం, రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు రామినేని రాజేంద్రప్రసాద్, పోలోజు శ్రీహరి, యాసం ప్రదీప్, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, అది సతీష్, బోదోగుంట సతీష్, బూత్ అధ్యక్షులు కొండిల సాయి, సత్యనారాయణ, శంకరయ్య, గోపాల్ రెడ్డి, బిరం తిరుపతి, తదితరులు నాయకులు పాల్గొన్నారు

## ట్రంప్‌తో విభేదాలు.. ఆ పోస్టులు చాలాదూరం వెళ్లాయంటూ మస్క్ పశ్చాత్తాపం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య విభేదాలు నెలకొన్న విషయం తెలిసిందే. నిన్నమొన్నటి వరకూ చెట్టాపట్టాలేసుకుని తిరిగిన వీరిద్దరూ ఇప్పుడు సామాజిక మాధ్యమాల వేదికగా మాటల యుద్ధానికి దిగుతున్నారు. ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకుంటున్నారు. ట్రంప్‌తో విభేదాలపై బిలియనీర్ తాజాగా స్పందించారు. ఈ మేరకు పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. గతవారం అధ్యక్షుడు ట్రంప్ గురించి తాను చేసిన కొన్ని పోస్టులు చాలా దూరం వెళ్లాయన్నారు. అందుకు తాను చింతిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో మస్క్ ఓ పోస్టు పెట్టారు. 'గత వారం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురించి నేను చేసిన పోస్టులు చాలా దూరం వెళ్లాయి. అందుకు నేను చింతిస్తున్నాను' అంటూ అందులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. కాగా, ఇటీవలే ట్రంప్ యంత్రాంగం తెచ్చిన 'బిగ్ బ్యూటీఫుల్ బిల్లు'ను మస్క్ వ్యతిరేకించడంతోనే ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ బిల్లు విషయంలో ట్రంప్‌పై మస్క్ నేరుగానే విమర్శలు గుప్పించారు. ట్రంప్‌ను అభిశంసించి, ఆ స్థానంలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌ను అధ్యక్షుడిగా చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో ట్రంప్‌నకు సంబంధాలున్నాయని, ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరుందని, అందుకే దానిని ఆయన బయటపెట్టడం లేదంటూ సంచలన ఆరోపణలు చేశారు. గ్ బ్యూటిఫుల్ బిల్ వ్యవహారంలో మస్క్ తీరుతో తాను విసిగిపోయానంటూ ట్రంప్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అంతేకాదు, 'మా బడ్జెట్‌లో నిధులను, బిలియన్ల కొద్దీ డాలర్లను ఆదా చేయాలంటే సులభమైన మార్గం ఎలాన్ మస్క్‌కు ఇచ్చిన ప్రభుత్వ సబ్సిడీలను, కాంట్రాక్టులను రద్దు చేయడమే' అంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనతో టెస్లా షేర్లు 14.3 శాతం నష్టపోయి, 150 బిలియన్ డాలర్ల సంపద ఆవిరైంది. ఒకే రోజు ఇంత గరిష్ట స్థాయిలో నష్టపోవడం టెస్లా చరిత్రలో ఇదే ప్రథమం. ఇది జరిగిన కొద్ది సేపటికి ట్రంప్‌ను అధ్యక్ష పదవి నుంచి అభిశంసించాలంటూ మస్క్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

మస్క్ పార్టీ 'ద అమెరికా పార్టీ'? అమెరికా అధ్యక్షుడు ట్రంప్, టెస్లా అధినేత మస్క్ మధ్య తీవ్ర విభేదాలు చోటుచేసుకుని మిత్రులిద్దరూ శత్రువులుగా మారిన క్రమంలో మస్క్ కొత్త పార్టీకి శ్రీకారం చుడతారనే ప్రచారం జరుగుతున్నది. ఇదే విషయాన్ని మస్క్ 'ద అమెరికా పార్టీ' అనే పార్టీ ఏర్పాటు గురించి ఎక్స్‌లో సూచనప్రాయంగా వెల్లడించారు. దీనిపై ఆయన ఇప్పటికే సామాజిక మాధ్యమంలో అభిప్రాయ సేకరణ కూడా జరిపారు. దీంతో ఈ మిలియనీర్ కొత్త పార్టీ పెట్టడం ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతున్నది.


## 24 గంటల ముందే టికెట్ కన్ఫమేషన్..
### వెయిటింగ్ లిస్టు ప్యాసింజెర్లకు రైల్వేశాఖ గుడ్ న్యూస్



న్యూఢిల్లీ: రైలు ప్రయాణికులకు రిజర్వేషన్ టికెట్ కన్ఫర్మేషన్ ఇప్పుడు రైలు బయలుదేరడానికి కేవలం నాలుగు గంటల ముందే తెలుస్తోంది. అయితే వెయిటింగ్ లిస్టులో ఉన్న ప్రయాణికులకు తమ టికెట్ కన్ఫర్మేషన్ గురించి రైలు బయలుదేరడానికి 24 గంటల ముందే లిస్టును తయారు చేసే ప్రక్రియపై రైల్వేశాఖ(%=ఖఅశ్రీఖఎం%) ట్రయల్స్ నిర్వహిస్తున్నది. దీనిపై రైల్వే మంత్రిత్వశాఖ బుధవారం ప్రకటన చేసింది. పైలెట్ పద్ధతిలో ఈ ప్రాజెక్టును చేపడుతున్నట్లు అధికారులు చెప్పారు. ఒకవేళ ప్రయాణికుల నుంచి పాజిటివ్ స్పందన వస్తే, అప్పుడు ఈ విధానాన్ని అమలు చేసే అవకాశం ఉంటుందని రైల్వేశాఖ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. 24 గంటల ముందే చార్ట్ ప్రిపరేషన్‌పై పైలెట్ ప్రాజెక్టును బికనీర్ డివిజన్‌లో చేపడుతున్నారు. ప్రస్తుతం 4 గంటల ముందు చార్ట్ ప్రిపరేషన్ జరుగుతున్నా.. ఆ సమయానికి 24 గంటలకు పెంచనున్నట్లు తెలస్తోంది. రైల్వే బోర్డు ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిసిటీ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్ కుమార్ దీనిపై మాట్లాడారు. వెయిటింగ్ లిస్టు కేటగిరీలో ఉన్న ప్రయాణికులు తమ ప్రయాణం గురించి ఆందోళన చెందుతున్నారని, వాళ్లను దృష్టిలో పెట్టుకుని 24 గంటల ముందే టికెట్ కన్ఫర్మేషన్ చేస్తున్నట్లు చెప్పారు. ఒకవేళ టికెట్ కన్ఫర్మ్ అయితే, ఆ ప్యాసింజెర్ టికెట్‌ను రద్దు చేస్తే అప్పుడు అతను ఎక్కువ అమౌంట్ కోల్పోయే ప్రమాదం ఉంది. క్యాన్సలేషన్ పాలసీ ప్రకారం రైలు బయలుదేరడానికి 12 నుంచి 48 గంటల మధ్య కన్ఫర్మ్ టికెట్‌ను రద్దు చేస్తే, అప్పుడు టికెట్ అమౌంట్‌పై 25 శాతం మాత్రమే వెనక్కి ఇచ్చేస్తారు.


## ఆ రక్తపు మరకలు రాజా రఘువంశీవే.. ఫోరెన్సిక్ రిపోర్టులో వెల్లడి

రాజా రఘువంశీ హత్య కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగు తోంది. మేఘాలయ పోలీసులు కేసులో ప్రధాన నిందితురాలిగా రాజా రఘువంశీ భార్య సోనమ్‌ను ఉత్తరప్రదేశ్ నుంచి, రఘువంశీపై దాడిచేసి హతమార్చిన కిరాయి హంతకులను మధ్యప్రదేశ్ నుంచి ట్రాన్సిట్ రిమాండ్‌పై షిల్లాంగ్‌కు తీసుకొచ్చి సదార్ పోలీస్ స్టేషన్‌లో విచారిస్తున్నారు. ఘటనా ప్రాంతంలో రక్తపు మరకలతో



దొరికిన షర్టును, కత్తిని, రెయిన్ కోటును స్వాధీనం చేసుకున్న పోలీసులు పరీక్షల ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. ఈ పరీక్షల్లో షర్ట్‌పై ఉన్న రక్తపు మరకలు రాజా రఘువంశీవేనని తేలింది. రెయిన్ కోర్టుపైన, కత్తిపైన ఉన్న రక్తపు మరకలను పరీక్షించాల్సి ఉంది. రక్తపు మరకలు ఉన్న షర్ట్ నిందితుల్లో ఒకడైన ఆకాశ్‌దిగా పోలీసులు గుర్తించారు. హత్య సమయంలో ఆకాశ్ షర్ట్‌పై రక్తపు మరకలు పడటంతో అక్కడే తీసేశాడని, ఆ తర్వాత సోనమ్ తన రెయిన్‌కోట్‌ను ఆకాశ్‌కు ఇచ్చిందని, ఘటనా ప్రాంతం నుంచి ఆరు కిలోమీటర్ల దూరం వెళ్లిన తర్వాత ఆకాశ్ రెయిన్‌కోట్‌ను తీసేసి వేరే దుస్తులు ధరించాడని పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అదేవిధంగా నిందితుల్లో ఒకడైన ఆనంద్ అరెస్ట్ సమయంలో ధరించిన షర్ట్‌పై కూడా రక్తపు మరకలు ఉన్నాయని, ఆ షర్ట్‌ను కూడా పరీక్షలకు పంపామని, రిపోర్టు రావాల్సి ఉందని పోలీసులు తెలిపారు. కాగా, మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ, సోనమ్ రఘువంశీ మే 11న వివాహం చేసుకున్నారు. మే 20న మేఘాలయకు హనీమూన్‌కు వెళ్లారు.

# 5 వేల మందిని తొలగిస్తున్నాం..
## లేఆఫ్స్ ప్రకటించిన ఇంటెల్




ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తాజాగా చిప్ తయారీ సంస్థ ఇంటెల్ తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఈ వారంలో 5 వేల మందికిపైగా ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. కాగా, ఇంటెల్ 4 వేల మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించనున్నట్లు ఇటీవలే అంచనాలు వెలువడిన విషయం తెలిసిందే. అయితే, 4 వేల మంది కాదని, 5 వేల మందిని తొలగిస్తున్నట్లు సంస్థ తాజాగా ప్రకటించింది. ఈ వారంలోనే అమెరికా వ్యాప్తంగా తొలగింపులు ఉంటాయని స్పష్టం చేసింది. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా లే ఆఫ్‌లు అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఒరెగాన్, కాలిఫోర్నియాలో ఎక్కువగా తొలగింపులు ఉంటాయని పేర్కొంది. ఇందులో కాలిఫోర్నియా ఆఫీస్ నుంచి 1,935 మంది, ఒరెగాన్ యూనిట్ నుంచి 2,392 మంది తమ ఉద్యోగాలను కోల్పోనున్నట్లు తెలిసింది. అరిజోనా కార్యాలయం నుంచి 696 మందిపై వేటు పడనున్నట్లు సమాచారం. ఈ ఏడాది మార్చిలో ఇంటెల్ కొత్త సీఈఓగా లిప్-బు టాన్ (%బాఱజూ-దీబ ఖఅ%) బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఆయన ఆధ్వర్యంలో భారీ పునర్వ్యవస్థీకరణ చేపడుతున్న ఇంటెల్, తన ఉద్యోగుల్లో 20 శాతానికి పైగా తొలగించాలని యోచిస్తోంది. ఇందులో భాగంగానే లేఆఫ్స్‌ను ప్రకటించింది.




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మరోసారి సుం కాల కత్తి ఝుళిపించారు. బ్రాండెడ్, పేటెంటెడ్ ఫార్మాస్యూటికల్ డ్రగ్స్‌పై 100శాతం, కిచెన్ క్యాబినెట్లు, బాత్‌రూమ్ వ్యానిటీ... అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మరోసారి సుం కాల కత్తి ఝుళిపించారు. బ్రాండెడ్, పేటెంటెడ్ ఫార్మాస్యూటికల్ డ్రగ్స్‌పై 100శాతం, కిచెన్ క్యాబినెట్లు, బాత్‌రూమ్ వ్యానిటీ (సింక్, దాని కింద ఉండే స్టోరేజీ క్యాబినెట్)లపై 50్న, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై (కుషన్ ఉన్న సోఫాలు/కుర్చీల వంటివి) 30్న, హెవీ ట్రక్కులపై 25్న దిగుమతి సుంకాలు విధిస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ఈ సుంకాల గురించి ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ట్రూత్ సోషల్' పోస్టు ద్వారా వెల్లడించారు. "అక్టోబరు 1 నుంచి.. బ్రాండెడ్, పేటెంటెడ్ ఫార్మా ఉత్పత్తులపై 100శాతం సుంకం విధిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ ఉత్పత్తులన్నీ విదేశాల నుంచి అమెరికాను వరదలా ముంచెత్తుతున్నాయని.. ఇది చాలా అన్యాయమని.. అమెరికా జాతీయ భద్రతను కాపాడుకోవడం కోసం, ఇతర కారణాలరీత్యా, అమెరికా తయారీ రంగాన్ని రక్షించుకోవడానికే వాటిపై సుంకాలు విధిస్తున్నానని పేర్కొన్నారు. అమెరికాలో తయారీ ప్లాంట్లను నిర్మిస్తున్న కంపెనీలకు (నిర్మాణం మొదలుపెట్టినవి/ఇప్పటికే జరుగుతున్నవి) ఈ సుంకాలు వర్తించవని ట్రంప్ తెలిపారు. ఇప్పటికే అమెరికాలో ఫ్యాక్టరీలు నిర్మించిన కంపెనీలకు ఈ సుంకాలు వర్తిస్తాయా? లేదా అనే అంశంపై స్పష్టత లేదు. ట్రంప్ సుంకాల ప్రకటనతో నిఫ్టీ ఫార్మా ఇండెక్స్ శుక్రవారం 2.5శాతం పతనమైంది. సన్ ఫార్మా షేరు ధర 4.87శాతం తగ్గి 52వారాల కనిష్ఠానికి (రూ. 1,548), గ్లాండ్ ఫార్మా షేరు 4.7% తగ్గి రూ. 1,880 కి.. బయోకాన్ షేర్ 3.68్న తగ్గి రూ.342.85కు చేరాయి. లారస్‌ల్యాబ్స్, ఇప్కా ల్యాబ్స్, దివీస్, జైడస్ లైఫ్, అల్‌కెమ్ ల్యాబ్స్, సిప్లా, అజంతా ఫార్మా, డాక్టర్ రెడ్డీస్, టొరెంట్ ఫార్మా, అబ్బాట్ ఇండియా, గ్లెన్‌మార్క్ తదితర కంపెనీల షేర్లు 0.8%-3.2% పతనమయ్యాయి. ట్రంప్ విధించిన సుంకాలు బ్రాండెడ్, పేటెంటెడ్ ఔషధాలపైనే కాబట్టి జనరిక్ ఔషధాలకు మినహాయింపు ఉండటంతో ఈ సుంకాల ప్రభావం భారత కంపెనీలపై తక్షణమే పెద్దగా పడదని డాక్టర్‌రెడ్డీస్, సన్ ఫార్మా సహా దేశంలోని 23ప్రముఖ ఫార్మా కంపెనీల సమాహారమైన ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలయెన్స్ (ఐపీఏ) సెక్రటరీ జనరల్ సుదర్శన్ జైన్ తెలిపారు. భారత ఫార్మా ఉత్పత్తుల అమ్మకాలను ప్రోత్సహించే ఫార్మాస్యూటికల్ ఎక్స్‌పోర్ట్స్‌ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఫార్మెక్సిల్) చైర్మన్ నమిత్ జోషి ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. మన కంపెనీల ఎగుమతుల్లో ఎక్కువ సాధారణ జనరిక్ ఔషధాలే కాబట్టి.. పెద్దపెద్ద భారతీయ కంపెనీలన్నీ ఇప్పటికే అమెరికాలో కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి కాబట్టి సుంకాల తక్షణ ప్రభావం అంతగా ఉండదన్నారు. భారత్ వీలైనంత త్వరగా అమెరికాతో, ఈయూతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలని ఫౌండేషన్ ఫర్ ఎకనమిక్ డెవల్‌పమెంట్ వ్యవస్థాపక సంచాలకుడు రాహుల్ అహ్లూవాలియా సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా.. భారతదేశ ఫార్మా ఉత్పత్తులకు అతిపెద్ద ఎగుమతి మార్కెట్.. అమెరికానే! ఫార్మెక్సిల్ లెక్కల ప్రకారం.. 2024-25ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు వివిధ దేశాలకు ఎగుమతి కాగా.. అందు లో అత్యధికంగా 31శాతం ఉత్పత్తులు అమెరికాకే వెళ్లాయి. ఆ ఉత్పత్తుల విలువ 8.7బిలియన్ డాలర్లు (దాదాపు రూ.77,138కోట్లు).

## అతిగా లాబీయింగ్ చేయొద్దు.. ట్రంప్‌కు నోబెల్ కమిటీ పరోక్ష హెచ్చరిక



నోబెల్ ప్రైజ్ కోసం డొనాల్డ్ ట్రంప్ తెగ ఆశపడుతున్న నేపథ్యంలో నోబెల్ కమిటీ కీలక వ్యాఖ్యలు చేసింది. లాబీయింగ్‌కు దూరంగా నోబెల్ బహుమతి గ్రహీతల ఎంపిక కోసం ప్రయత్నిస్తామని వ్యాఖ్యానించింది. నోబెల్ శాంతి బహుమతి కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతగా ఆరాటపడుతున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పలు యుద్ధాలను ఆపిన తను కచ్చితంగా నోబెల్ శాంతి బహుమతికి అర్హుడినని విశ్వసిస్తున్నారు. శాంతి స్థాపన కోసం తను చేసిన కృషి గురించి ఇటీవల ఐక్యరాజ్య సమితి సమావేశాల సందర్భంగా ట్రంప్ మరోసారి ప్రస్తావించారు. అయితే, నోబెల్ ప్రైజ్ కోసం ఇంతగా ఆరాట పడటం చివరకు వికటించే అవకాశం ఉందని నోబెల్ కమిటీ కూడా ఇటీవల అభిప్రాయపడింది. ట్రంప్ పేరెత్తకుండా ఈ హెచ్చరికలు చేసింది ఇటీవల ట్రంప్ ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో మాట్లాడుతూ తన అసంతృప్తిని వెళ్ళగక్కారు. 'నేను ఏడు యుద్ధాలను ఆపాను. ఆయా దేశాధినేతలతో నేను స్వయంగా మాట్లాడాను. రోజంతా శ్రమించాను. ఐక్యరాజ్య సమితి నుంచి నాకు ఎలాంటి సాయం అందలేదు. పని చేయని ఎస్కలేటర్, టెలీప్రాంప్టర్ మాత్రమే యూఎన్ నుంచి నాకు వచ్చాయి' అని ట్రంప్ అన్నారు ఈ నేపథ్యంలో నోబెల్ కమిటీ డిప్యూటీ లీడర్ ఆశ్లే టోయే స్పందించారు. 'కొందరు నోబెల్ బహుమతి కోసం తీవ్రంగా ప్రయత్నిస్తుంటారు. మా నిర్ణయాలను ప్రభావితం చేసేందుకు తీవ్రంగా లాబీయింగ్ చేస్తుంటారు. కానీ మేము నాలుగు గోడల మధ్య బయటి ప్రభావాలు లేకుండా పనిచేసేందుకు ప్రయత్నిస్తుంటాము. అసలు మా మధ్య ఏకాభిప్రాయం కుదరడమే చాలా కష్టం' అని స్పష్టం చేశారు .ఇక డొనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ బహుమతి వచ్చే అవకాశమే లేదని చరిత్రకారుడు ఆస్లే స్వీన్ అన్నారు. గాజా యుద్ధంలో ఆయన ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచారని, రష్యా ఉక్రెయిన్‌ను ఆక్రమిస్తున్న సమయంలో పుతిన్‌కు అనుకూలంగా వ్యవహరించారని గుర్తు చేశారు. దీంతో, ఆయనకు నోబెల్ శాంతి బహుమతి వచ్చే అవకాశం లేదని అన్నారు. 'ట్రంప్ కారణంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా తప్పుకుంది. పారిస్ ఒప్పందం నుంచి కూడా వైదొలగింది. ఇలాంటి వాళ్లకు నోబెల్ ప్రైజ్ రావాలని ఎవరూ కోరుకోరు కదా' అని ఓస్లాలోని పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన నీనా గ్రేగర్ పేర్కొన్నారు.




## రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొని.. ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి.రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచగా.. ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు దన్నుగా నిలిచాయి.సెన్సెక్స్ ఉదయం 84,257.17 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,299.78) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైనప్పటికీ.. కాసేపటికే లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 84,648.40 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొంది. చివరికి 33.49 పాయింట్ల నష్టంతో 84,266.29 వద్ద ముగిసింది. నిఫ్టీ 13.95 పాయింట్ల నష్టంతో 25,796.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.82గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్, టాటా స్టీల్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 70.77 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2671 డాలర్ల వద్ద కొనసాగుతోంది.రేపు సెలవు: గాంధీ జయంతి సందర్భంగా స్టాక్ మార్కెట్లు రేపు పనిచేయవు. మళ్లీ గురువారం ట్రేడింగ్ జరుగుతుంది.

## బంగారం తాకట్టు పెట్టి రుణం తీసుకుంటున్నారా? ఇది చదవండి..



పురాతన కాలం నుంచి బంగారాన్ని తాకట్టు పెట్టి రుణం తీసుకోవడం భారత్‌లో సాధారణ విషయం. గతంలో ఎక్కువగా ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు, వ్యక్తుల వద్ద బంగారాన్ని ఉంచి ప్రజలు రుణాలు తీసుకునేవారు.ఇప్పుడు బంగారం తాకట్టు పెడితే చాలు..రుణం ఇవ్వడానికి బ్యాంకులు తమ పనిదినాలలో సిద్ధంగా ఉంటున్నాయి. బ్యాంకులు చాలా రుణాలకు క్రెడిట్ స్కోరు, రుణగ్రహీత తిరిగి చెల్లించే ఆర్థిక సామర్థ్యం, మొదలైనవి పరిశీలిస్తాయి. అయితే, బంగారు రుణాలపై బ్యాంకులు అవేవి చూడవు. ఈ రుణాన్ని కొన్ని బ్యాంకులు కేవలం 45 నిమిషాల్లోనే అందజేస్తున్నాయి. రుణాలన్నింటిలోను బంగారంపై రుణం పొందడమే చాలా సులభం. ఇలాంటి రుణాలకు దరఖాస్తు చేసే ముందు కొన్ని విషయాలు తెలుసుకోవాలి, అవేంటంటే..బ్యాంకులు రుణాలిచ్చేటప్పుడు ఇల్లు, విద్యా, వాహనం, ఉత్పత్తి రంగం, వ్యాపారం ఇలాంటి అనేక అంశాల ఆధారంగా రుణాలు ఇస్తుంటాయి. అయితే, బంగారంపై రుణాలు పొందేవారిపై ఆ డబ్బును ఎలా ఖర్చు పెట్టాలనే నియంత్రణ ఉండదు. రుణం ద్వారా పొందిన నిధులను ఎలాంటి అవసరానికైనా ఖర్చు పెట్టొచ్చు. పిల్లల ఫీజులు, వైద్య ఖర్చులు, వ్యాపార ఖర్చులు, పాత అప్పులను చెల్లించడానికి, ముఖ్యమైన కుటుంబ వేడుకలకు బంగారు రుణాలు ఎంతగానో ఉపయోగపడతాయి. ముఖ్యంగా, అత్యవసర పరిస్థితుల్లో తక్కువ వడ్డీకి లభించే బంగారంపై రుణం పొందడం మంచి అవకాశమని చెప్పొచ్చు. ఇతర రకాల రుణాలతో పోలిస్తే ఈ రుణం అర్హత, ప్రమాణాలు సరళమైనవి. రీపేమెంట్ ఆప్షన్లు అనువైనవి.ఏ ఇతర రుణంతో పోల్చి చూసినా బంగారు రుణాలపై వడ్డీ తక్కువే ఉంటుంది. అయితే, ఈ రుణం తీసుకునేవారు వివిధ బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల ఆఫర్లను పోల్చిచూసుకోవాలి. కొన్ని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకులు 8.80% నుంచి ఈ రుణాలు అందజేస్తున్నాయి. తాకట్టు పెట్టే బంగారం పరిమాణాన్ని బట్టి బ్యాంకులు రూ.1500 నుంచి రూ.1.50 కోట్ల వరకు రుణంగా అందజేస్తున్నాయి. తిరిగి చెల్లించే కాలవ్యవధి 3 నెలల నుంచి 4 ఏళ్ల వరకు ఉంటుంది. వడ్డీ రేట్లు, మొత్తం రుణ ఆమోదం, ఈఎంఐల కాలవ్యవధి వివిధ బ్యాంకుల్లో వేర్వేరుగా ఉండొచ్చు.రుణం ఎంత శాతం?ప్రస్తుతం బంగారం ఆల్–టైం హైలో ఉండడంతో తాకట్టుపై ఎక్కువగానే రుణం లభిస్తోంది. మంజూరయ్యే రుణం..బంగారం స్వచ్ఛతపై ఆధారపడి ఉంటుంది. బంగారం స్వచ్ఛత తప్పనిసరిగా 18 నుంచి 24 క్యారెట్ల మధ్య ఉండాలి. ఆ అభరణాలకు విలువైన రాళ్లు కలిగి ఉన్నా సరే వాటి బరువును లెక్కించరు. మీకు బ్యాంకులు ఇచ్చే రుణం బంగారం విలువపై 70% వరకు మాత్రమే ఉంటుంది. బ్యాంకులు, బంగారం ధరను బట్టి రుణ మొత్తాన్ని నిర్ణయిస్తాయి. కొన్ని సంస్థలు అదే రోజు ధరను పరిగణనలోకి తీసుకుంటే, మరికొన్ని సంస్థలు వారం లేదా పక్షం పాటు సగటు బంగారం ధరను పరిగణనలోకి తీసుకుంటాయి. దరఖాస్తుదారులను వ్యక్తిగత రుజువులుగా పాన్ కార్డు, ఆధార్ కార్డులను అడుగుతాయి.రుణాన్ని ఎలా చెల్లించొచ్చు?చాలా బ్యాంకులు ఇతర రుణాల మాదిరిగానే బంగారంపై రుణాలకు ఈఎంఐల సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. అంటే, కొన్ని నెలలు అసలు, వడ్డీ కలిపి సమాన వాయిదాలుగా చెల్లించొచ్చు. ప్రతీ నెలా వేతనం ఉండే ఉద్యోగులకు ఇది బాగుంటుంది. ప్రతి నెల ఈఎంఐ చెల్లించలేనివారు(రైతులు, సీజనల్ వ్యాపారస్తులు, మొదలగువారు) మెచ్యూరిటీ సమయంలో ఒకేసారి అసలు, వడ్డీ కలిపి చెల్లించే వెసులుబాటు కూడా ఉంది. అంతేకాకుండా, కొన్ని బ్యాంకులు ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యాన్ని ఇస్తున్నాయి. అంటే, బ్యాంకులు ఈ రుణాన్ని ఒక ప్రత్యేక ఖాతాలో వేస్తాయి. రుణగ్రహీత ఆ ఖాతా నుంచి వినియోగించిన మొత్తానికి మాత్రమే వడ్డీ చెల్లించాలి. ఇటువంటి సౌకర్యం స్వయం ఉపాధి, ఉద్యోగస్తులకు అనువైంది. బంగారు రుణాల ముందస్తు చెల్లింపులపై ఎలాంటి ఛార్జీలు ఉండవు. రుణాన్ని గడువుకు ముందే ఎలాంటి అదనపు రుసుము లేకుండా చెల్లించొచ్చు. కొన్ని రుణ సంస్థలు..నిర్ణీత మొత్తాన్ని చెల్లిస్తే, తాకట్టుగా అందించిన బంగారంలో కొంత భాగాన్ని తిరిగి తీసుకోవడానికి కూడా అనుమతిస్తున్నాయి.రుణం డిఫాల్టయితే..అత్యవసర పరిస్థితుల్లో బంగారంపై రుణం త్వరగానే మంజూరవుతుంది. కానీ, చెల్లింపులపై డిఫాల్ట్ అయినప్పుడు బ్యాంకు నోటిసు ఇచ్చి ఆ తర్వాత బంగారాన్ని వేలం వేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో రుణగ్రహీత బంగారంపై అనుకూల రేటును పొందలేరు. కాబట్టి, ఇటువంటి సమయాల్లో బకాయిని చెల్లించడానికి కాస్త ఎక్కువ సమయం ఇచ్చే రుణ సంస్థను ఎంచుకోవడం మేలు. రుణాన్ని రీ–షెడ్యూల్ చేయమని కూడా బ్యాంకును అభ్యర్థించొచ్చు.తాకట్టు బంగారం సురక్షితమేనా..మీకు రుణం కావలసినప్పుడు బ్యాంకు బంగారాన్ని హామిగా తీసుకుంటుంది. ఆ బంగారాన్ని కొన్ని నెలలు/ఏళ్లపాటు సురక్షితంగా భద్రపరచాల్సి ఉంటుంది. మీరు తాకట్టు పెట్టిన బంగారాన్ని బ్యాంకు/ఆర్థిక సంస్థ సురక్షితమైన ప్రదేశం(స్ట్రాంగ్ రూం)లో భద్రపరుస్తుందా లేదా అని మీరు గమనించాలి. రుణ సంస్థలు..దోపిడీ, అగ్నిప్రమాదం, విద్రోహ చర్యలు వంటి ఏదైనా దురదృష్టకర సంఘటనలను నిరోధించడానికి తప్పనిసరిగా బీమాతో పాటు సురక్షితమైన వ్యవస్థలను కలిగి ఉండాలి. ముఖ్యంగా, రుణ సంస్థలు అధునాతన సీసీటీవీ నిఘా వ్యవస్థతో పాటు అత్యాధునిక డిజిటల్ వాయిస్/వీడియో రికార్డింగ్ సౌకర్యాలు కలిగి ఉండాలి. అందుచేత, మీ తాకట్టు బంగారం నిశ్చింతగా, భద్రంగా ఉండడానికి ఆర్‌బీఐ నియంత్రణ, నియమాలకు కట్టుబడి ఉండే బ్యాంకు/ఆర్థిక సంస్థనే ఎంచుకోవాలి.బంగారు రుణాలిస్తున్న కొన్ని రుణ సంస్థలు అనేక అక్రమ పద్ధతులు అవలంబిస్తున్నట్లు %=దీ×% ఈ మధ్యన గుర్తించింది. కొన్ని సంస్థలు రుణాల జారీకి థర్డ్ పార్టీలను ఉపయోగించడంలో లోపాలున్నాయని, రుణం డిఫాల్టయినప్పుడు ఆభరణాల వేలం సమయంలో పారదర్శకత పాటించడం లేదని %=దీ×% తెలిపింది. ఇలాంటి విషయాల్లో ఆర్థిక సంస్థలు సక్రమంగా లేనప్పుడు రుణగ్రహీత తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంటుంది. కాబట్టి, గైడ్‌లైన్స్ కచ్చితంగా అనుసరిస్తున్న ఆర్థిక సంస్థలను ఎంచుకోవడం మంచిది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఆ తిక్క అలా కుదరాల్సిందే!

చేతిలో ఫోన్ ఉండటం ఆలస్యం... వరసగా ఆన్‌లైన్‌లో ఆర్డర్‌లు



పెట్టేస్తోంది నేటి యువత. దిల్లీలోని 'పీఎస్ అపార్ట్‌మెంట్'లో ఉన్న ఓ ఫ్లాట్‌లోనివాళ్లకి ఆ వ్యసనం మరీ ఎక్కువైనట్టుంది.రోజుకి 10–15 ఆర్డర్‌లకి చెందిన వస్తువులు వాళ్ల ఇంటిని వెతుక్కుంటూ వచ్చేవట. 'ఇలా రోజుకి పదిహేనుసార్లు ఆ ఇంటికి వెళ్లిరావడం నా వల్ల కావట్లేదు బాబోయ్' అంటూ ఫ్లాట్ ఓనర్‌ల సంఘానికి ఫిర్యాదు చేశాడట– డెలివరీ బాయ్స్ నుంచి వాటిని ఆ ఇంటికి చేర్చే సెక్యూరిటీ గార్డు. దాంతో ఆ సంఘం 'ఫ్లాట్‌లో ఉండేవాళ్లు ఎవరైనా ఒకట్రెండు డెలివరీలు మాత్రమే వచ్చేట్టు చూసుకోగలరు' అంటూ నోటీసులు జారీ చేసింది. ఇంతటికీ కారణమైన– పదిపదిహేను ఆర్డర్‌లు చేస్తూ వచ్చిన– ఫ్లాట్ ఓనర్‌కి ఈ పరిణామంతో నోట్లో పచ్చి వెలక్కాయ పడ్డట్టయ్యింది. ఆన్‌లైన్‌లో తనకెవరైనా మద్దతిస్తారని భావించాడేమో... ఆ అపార్ట్‌మెంట్ నోటీసుని 'ఎక్స్' ఖాతాలో పెట్టి 'చూశారా... మా అసోసియేషన్ వాళ్ల జులుం' అని వాపోయాడు. కానీ జరిగింది వేరు. ఎక్స్‌లో ఎవరూ జాలిచూపకపోగా 'మీ పిచ్చికి ఇంతకన్నా మర్యాదగా ఎవరు పరిష్కారం చూపిస్తారు?' అంటూ ఎదురు మందలించసాగారు. చూస్తుండగానే అది కాస్తా వైరలైపోయింది. ఒకరిద్దరు కాదు, సుమారు ఐదు లక్షలమంది దాన్ని రీట్వీట్ చేసి మరీ అసోసియేషన్‌ని సమర్థించారట!

## మామిడి ఆకుల టీ.. మెదడు ఆరోగ్యానికి బెస్ట్ మెడిసిన్.. ఎలా తాగాలంటే





మామిడి ఆకులకు హిందూ మతంలో విశిష్ట స్థానం ఉంది. పండగలు, శుభకార్యాలు, పూజ ఏ సందర్భం అయినా మామిడి ఆకులను గుమ్మాలకు తోరణాలుగా కడతారు. అయితే ఈ మామిడి ఆకులో అనేక ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. మామిడి ఆకును ఆయుర్వేదంలో, సాంప్రదాయ వైద్యంలో అనేక రకాలుగా ఉపయోగిస్తారు. మామిడి ఆకు టీ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అవి ఏమిటి? టీ తయారీ విధానం తెలుసుకుందాం.. మామిడి ఆకును ఆయుర్వేదంలో అనేక చికిత్సా పద్ధతులలో భాగంగా ఉపయోగిస్తున్నారు. పురాతన కాలం నుంచి ప్రజలు దీనిని వివిధ రూపాల్లో వినియోగిస్తున్నారు. గత కొన్ని ఏళ్లుగా మామిడి ఆకు ఆరోగ్య ప్రయోజనాలపై అనేక అధ్యయనాలు నిర్వహించబడ్డాయి. వాటిలో కొన్ని ఈ ఆకును తినడం వల్ల మెదడు కణాలను తిరిగి పెంచడంలో అనేక విధాలుగా సహాయపడుతుందని చూపించాయి. ఈ విషయంలో మరిన్ని పరిశోధనలు అవసరం.. అయితే వేల సంవత్సరాలుగా ఆయుర్వేదం ఇదే విషయాని వెల్లడిస్తోంది.

మామిడి ఆకులో మాంగిఫెరిన్, కాటెచిన్స్ , క్వెర్సెటిన్ వంటి పాలీఫెనోలిక్ సమ్మేళనాల సమృద్ధిలో ఉన్నాయి. ఈ సమ్మేళనాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ , యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి మెదడును ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇది జ్ఞాపకశక్తి క్షీణత, మానసిక అలసట, అల్జీమర్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ప్రధాన కారకం. వీటి నుంచి రక్షణ ఇస్తాయి మామిడి ఆకులు . అంతేకాదు ఈ ఆకులలో పుష్కలంగా లభించే మాంగిఫెరిన్, ఆక్సీకరణ ఒత్తిడికి వ్యతిరేకంగా సహజ కవచంగా పనిచేస్తుంది. వీటిల్లో ఉన్న పాలీఫెనోలిక్ సమ్మేళనాల శోథ నిరోధక స్వభావం మెదడులోని మైక్రోఇన్ఫ్లమేషన్‌ను శాంతపరచడంలో సహాయపడుతుంది. మామిడి ఆకులో ఉన్న ఈ లక్షణాలు నాడీ వ్యవస్థ ఆరోగ్యం , పనితీరుకు మద్దతు ఇస్తాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. 2024లో ఆరోగ్యంగా ఉన్న పెద్దవారిపై ఒక అధ్యయనం చేశారు. ఇందులో పెద్దలకు 300 %ఎస్త్ర% మోతాదులో మామిడి ఆకుల టీని ఇచ్చి పరీక్షించారు. ఈ ఫలితం మెదడు పనితీరుపై అద్భుతమైన ప్రభావాన్ని చూపించింది. 2025 అధ్యయనంలో యువకులపై నిర్వహించిన మరో అధ్యయనంలో తక్కువ మోతాదులో మామిడి ఆకు సారం ఇచ్చారు. వీరిలో వేగవంతమైన ప్రాసెసింగ్, మెరుగైన మానసిక వశ్యత, గందరగోళ భావనలు తగ్గాయని తేలింది. మెదడు ఆరోగ్యానికి మించి మామిడి ఆకుల ప్రయోజనాలు మెదడు పని తీరుని పెంచే సామర్థ్యంతో పాటు, సాంప్రదాయ వైద్యం , అభివృద్ధి చెందుతున్న ఆధునిక పరిశోధనలు రెండూ మామిడి ఆకులను శరీరానికి సహజ శక్తి కేంద్రంగా గుర్తించాయి. మధుమేహాన్ని నిర్వహించడానికి ఆయుర్వేదంలో మామిడి ఆకులు చాలా కాలంగా ఉపయోగించబడుతున్నాయి. యాంటీఆక్సిడెంట్లలో దీనిలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ ఆక్సీకరణను తగ్గించడం, ప్రసరణను మెరుగుపరచడం ద్వారా గుండెను రక్షించడంలో సహాయపడతాయి. కొన్ని అధ్యయనాలు మామిడి ఆకుల సారం జీవక్రియను పెంచుతుందని.. శరీర కొవ్వును నిర్వహించడంలో సహాయపడుతుందని సూచిస్తున్నాయి.మామిడి ఆకుల టీ ఎలా తీసుకోవాలంటేమామిడి ఆకు టీ: కొన్ని తాజా మామిడి ఆకులను నీటిలో మరిగించడం ద్వారా.. సాధ్యమైనంత మంచి ప్రయోజనాలను పొందవచ్చు.టీ తయారు చేయడానికి 4–5 లేత ఆకులను కడిగి, 1.5–2 కప్పుల నీటిలో 10 నిమిషాలు ఉడకబెట్టండి. మూత పెట్టి మరో 5 నిమిషాలు అలాగే ఉంచండి. తర్వాత వడకట్టి, నిమ్మకాయ లేదా తేనె కలిపి వేడిగా తాగండి.మామిడి ఆకుల పొడి: మామిడి ఆకుల పొడిని.. లేదా రసాన్ని.. రసాలతో లేదా గోరువెచ్చని నీటిలో కలుపుకుని తీసుకోవచ్చు. అయితే మామిడి ఆకు టీ లేదా సారాలను మితంగా తీసుకోవడం సురక్షితం. ముఖ్యంగా ఇప్పటికే ఉన్న వైద్యం తీసుకుంటూ మందులు తీసుకుంటున్న వారు ఈ మామిడి ఆకుల టీని తీసుకునే ముందు వైద్య సహాయం తప్పనిసరి.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కొత్తగూడెంలో డి-అడిక్షన్ సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /7 అక్టోబర్/ అక్షరం న్యూస్ : జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ ఆదేశాల ప్రకారం డి అడిక్షన్ సెంటర్ ను కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రారంభించారు ఉచిత న్యాయ సహాయం మరియు చికిత్స ను ఈ కేంద్రం ద్వారా అందిచడం జరుగుతుందని తెలిపారు.యువత వ్యసనాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. డ్రగ్స్ రహిత జిల్లా కోసం పాటు పడాలని తెలిపారు. ఈ పునరావాస కేంద్రం ద్వారా వ్యాసనాల నుండి బయటపడటానికి అవసమైనా చికిత్స మరియు సమాజం లో ఒంటరిగా లెమనే భరోసా ఇస్తాయని తెలిపారు.డి ఎం వో జయలక్ష్మి, అద్వకేట్స్ ఎం రమేష్, ఏ పార్వతి, పిఎల్వి రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పీ సబ్బతి విష్ణుమూర్తి పార్దివ దేహానికి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /7 అక్టోబర్/ అక్షరం న్యూస్ : గుండెపోటుతో మరణించిన డిఎస్పీ విష్ణుమూర్తి పార్థివ దేహానికి జూలూరుపాడులోని వారి స్వగృహానికి వెళ్లి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## భారత ప్రధాన న్యాయమూర్తి గవాయి పై దాడికి జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం నిరసన..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ లీగల్/ 7 అక్టోబర్/ అక్షరం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్ విజ్ఞప్తి మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ పర్మిషన్ ఇవ్వగా, మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు .ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ దికొండ రవికుమార్ ట్రెజరర్ లగడపాటి సురేష్, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ వాసం రమేష్, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ నిమ్మల మల్లికార్జున్ ,వైస్ ప్రెసిడెంట్ లు మీనా కుమారి, ప్రమీల, ఇ.కృష్ణకుమారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీలు హెచ్. సత్యనారాయణ, బి .మారీశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ ఏం స్వామినాథం, లేడీ రిప్రజెంటిటివ్ ఏం.యాద రమణ స్పోర్ట్స్ సెక్రెటరీ సిద్ధార్థ శంకర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాల్గొన్నారు

## 16న మోడీ శ్రీశైలం పర్యటన ఖరారు

### ఏర్పాట్లను పరిశీలించిన బిజెపి అధ్యక్షుడు మాధవ్

నంద్యాల,అక్టోబర్7ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16న శ్రీశైలం క్షేత్ర పర్యటన ఖరారైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తెలిపారు. శ్రీశైలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోది పర్యటించే ప్రదేశాలైన ఛత్రపతి శివాజి స్ఫూర్తి కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించినట్లు చెప్పారు. మంగళవారం శివాజి రాజదర్బార్, శివాజి ధ్యానమందిరం ఏర్పాట్లను ఎంపీ బైరెడ్డి శబరి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పరిశీలించారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ.. సరళీకృత జీఎస్టీ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమానికి ఈనెల 16న కర్నూలులో ప్రధాని మోదీ పాల్గొంటారని తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ మొదటిసారిగా శ్రీశైలం రావడం శుభ పరిణామమని అన్నారు.

# గవాయిపై దాడి చేసిన వారిపై దేశద్రోహం కేసు పెట్టాలి




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/7 అక్టోబర్/ అక్షరం న్యూస్ : భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై షూ విసిరి ఆయనపై దాడికి పాల్పడిన వ్యక్తిపై దేశ ద్రోహం కేసు పెట్టాలని వక్తలు డిమాండ్ చేశారు.బహుజన సంఘాల కన్వీనర్ తాండ్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొత్తగూడెం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈసందర్భంగా హాజరైన వక్తలు మాట్లాడుతూ జస్టిస్ గవాయి పై జరిగిన దాడి భారతదేశ 140 కోట్ల మంది ప్రజలపై మరియు భారత రాజ్యాంగంపై దాడి అని కావాలని ప్రధాన న్యాయమూర్తి పై దాడికి కుట్రచేశారని ఒకవేళ ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో పౌర సమాజం ఏకధాటి పైకి వచ్చి రాజ్యాంగాన్ని రాజ్యాంగ శక్తులను రక్షించుకుంటామని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ బాలశౌరి,జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుసపాటి శ్రీనివాస్ టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా రమేష్ కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు లోగాని శ్రీనివాస్ సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ ప్రధాన కార్యదర్శి అంతోటినాగేశ్వరరావు, ఐ ఎల్ పి ఏ అధ్యక్షులు గోపికృష్ణ పౌర హక్కుల సంఘం నాయకులు ఉపేందర్ మారుపాక రమేష్ సాదిక్ పాషా అడ్వకేట్లు భానుప్రియ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ న్యూ డెమోక్రసీ జిల్లా సెక్రెటరీ గౌని నాగేశ్వరరావు ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి సంజీవ్ బీసీ నాయకులు బండి రాజు గౌడ్ ప్రభాకర్ అంకినీడు ప్రసాద్ మహిళా నాయకులు మేదిని లక్ష్మి,దంసలపూడి భాస్కర్,బామ్ సేఫ్ నాయకులు సాగర్,బండి పల్లి కిరణ్,శివ,కొప్పుల రమేష్,సురేందర్‌లి తదితరులు పాల్గొన్నారు

# న్యాయవ్యవస్థపై మతోన్మాదుల దాడిని కండించాలి

- సిజెఐ గవాయ్ దాడి ఘటన న్యాయవావస్థను దెబ్బతీసే కుట్ర
- దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి
- సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య
- సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /7 అక్టోబర్/ అక్షరం న్యూస్ : భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై మతోన్మాద ముసుగులో ఉన్న న్యాయవాది జరిపిన దాడి ప్రజాస్వామ్య పునాదులపై జరిగిన దాడి అని, ఈ దాడిని భారతీయ సమాజం ముక్తకంఠంతో కండించాలని సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య అన్నారు. సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ న్యాయస్థానంలో జరిగిన దాడిని నిరసిస్తూ సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పోస్టాఫీసు సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని, న్యాయవ్యవస్థకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేశ న్యాయవ్యవస్థకు ప్రతీక అని, ఆయనపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్య పునాదులపై దాడి చేయడమేనని, ఇలాంటి సంఘటనలు న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీస్తాయని అన్నారు. ప్రభుత్వం తక్షణం దాడి వెనుక ఉన్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

న్యాయం చెప్పే గొంతుకలను బెదిరించడం, దాడులకు పాల్పడటం సరైది కాదని, న్యాయవాదులకు, న్యాయమూర్తులకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వానిదేనని, జరిగిన సంఘటనపై ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో గనిగళ్ల వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, జిల్లా సమితి సభ్యులు కె రత్నకుమారి, గౌనె మని, నాయకులు మర్రి గోపి, మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, షహీన్, పుట్టి భాగ్యలక్ష్మి, కైసర్, కత్తెర రాములు, కె ధర్మరాజు, గౌనె సురేష్, గుత్తుల శ్రీనివాస్, బాదావత్ రంజీ, మండల రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి

### కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/7 అక్టోబర్/ అక్షరం న్యూస్ : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించినారు.ముందుగా కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఎస్పీ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్ మరియు సబ్ డివిజన్లోని ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహన కల్పించాలని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.భాధితులకు అండగా ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ భాద్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి,అక్కడ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే కాళేశ్వరం మరమ్మత్తులు

**తుమ్మడిహట్టిపై రెండు ప్రత్యామ్నాయాలు**

**అధికారులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్**

**హైదరాబాద్, అక్టోబరు7 :** ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మరమ్మతులు చేపడతాం అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.. డిజైన్లు రూపొందించేందుకు జాతీయ నైపుణ్య సంస్థల కోసం నోటిఫికేషన్ ఇచ్చాం అని అన్నారు. శాస్త్రీయ పద్ధతిలో పారదర్శకంగా మరమ్మతులు చేపడతాం అన్నారు. తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తుమ్మిడిహట్టి విషయంలో రెండు ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కాలువల విషయంలో ఈనెల 22 లోపు నిర్ణయం తీసుకుంటామన్నారు. మైలారం ద్వారా సుందిళ్లకు ఒక కాలువ ప్రతిపాదన, నేరుగా ఎల్లంపల్లికి నీటి తరలింపు ఇంకో ప్రతిపాదన ఉంది. వ్యయం, హైడ్రాలిక్, ఇంధనం, అన్నీ పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. రెండు ప్రతిపాదనలపై ఇంజినీర్లు 2 వారాల్లోపు నివేదిక ఇవ్వాలని కోరాం. 2027 డిసెంబర్ నాటికి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తి చేయాలన్నది మా లక్ష్యం. వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. డిండి ఎత్తిపోతలపై అధికారులు 3 రోజుల్లోగా నివేదిక అందించాలి‘ అని ఉత్తమ్ అన్నారు.

# గురుకుల హాస్టల్లకు సప్లై చేసే నిత్యవసర సరుకులకు ధరలు పెంచండి





**-గురుకుల హాస్టల్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బూర యాదగిరి**

రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ అక్టోబర్ 7 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గురుకులాల హాస్టల్ లకు నిత్యవసర సరుకులు కూరగాయలు, మటన్, చికెన్, కోడిగుడ్లు, పండ్లు సప్లై చేసే కాంట్రాక్టర్ల నిత్యవసర సరుకులు పెరిగినందున ధరలు పెంచాలని రాజన్న సిరిసిల్ల జిల్లా గురుకుల హాస్టల్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బూర యాదగిరి జిల్లా అదనపు కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ఈ సంవత్సరము గురుకుల హాస్టల్లు ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్న కొత్త రేట్లతో టెండర్లు ఇంతవరకు వేయలేదని అన్నారు. ఇప్పుడు నిత్యవసర సరుకులు సిలిండర్, కూరగాయలు, మటన్, చికెన్, విపరీతంగా పెరగడంతో మరియు వర్కర్ల జీతాలు మొదలగు పెరగడంతో సప్లై చేయలేకపోతున్నామని పాత టెండర్లతో సప్లై చేస్తూ ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వా నిబంధనల ప్రకారం సమయానికి ఉదయం 7 గంటల నుండి పిల్లలకు టిఫిన్ భోజనం అందజేస్తున్నామని అన్నారు. కావున మాయందు దయ తలంచి ఈ కొత్త సంవత్సరం నిత్యవసర సరుకులకు ధరలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల హాస్టల్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు బూర యాదగిరి మరియు పాలకవర్గం పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఉచిత దర్శనం కల్పించని శిరీషాల వెంకటేశ్వరస్వామి "పాలకవర్గం"





**-గత 50 రూపాయల టికెట్ మీద 100 ముద్రించి అమ్మిన ఆలయ సిబ్బంది**

**-ఆగ్రహం వ్యక్తం చేసిన పౌర సంక్షేమ సమితి అధ్యక్షులు బియ్యం కార్ శ్రీనివాస్**

రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ అక్టోబర్ 7 (అక్షరం న్యూస్): సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా మంగళవారం రోజున శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగిందని జిల్లా పౌర సంక్షేమ సమితి అధ్యక్షులు బియ్యం కార్ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామివారి దర్శనంలో భక్తులకు గతంలో కంటే రెట్టింపు రేట్లు స్పెషల్ దర్శనం 100, సామాన్యులకు 30 రూపాయలకు పెంచారని సిరిసిల్లలోని చేనేత కార్మిక క్షేత్రమైన సామాన్య పేద ప్రజలు కుటుంబ సమేతంగా అధిక ధరలతో వెనుదిరిగారని వారికి ఉచిత దర్శనం కల్పించడంలో పాలకవర్గం విఫలమయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో సామాన్య ప్రజలకు ఉచిత దర్శనం కల్పిస్తున్నారని ఇక్కడి ప్రజలకు ఉచిత దర్శనం ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. శ్రీమంతులకు ఒక పద్ధతి పేదవారికి మరో పద్ధతి అంటూ మండిపడ్డారు. మరియు గతంలో వెంకటేశ్వర స్వామి ఆలయ పాలకవర్గం అధికారులు 50 రూపాయల టికెట్ మీద 100 రూపాయల రబ్బర్ స్టాంపుతో ముద్రించి విక్రయించారని దీనివల్ల అవినీతి జరుగుతుందని అనుమానలకు తావిస్తుందని అన్నారు. దీనిపై జిల్లా సంబంధిత అధికారులు స్పందించి విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షులు బియ్యం కార్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చీకోటి అనిల్ కుమార్, కోశాధికారి చిప్ప దేవదాసు సభ్యులు పుల్లూరి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పత్తి దినోత్సవం సందర్భంగా సమగ్ర సస్యరక్షణ పై రైతులకు శిక్షణ కార్యక్రమం




కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 07/అక్షరం న్యూస్:

అంతర్జాతీయ పత్తి దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల పరిధిలోని లక్ష్మాజిపల్లి గ్రామంలో హనుమాన్ టెంపుల్ దగ్గర.. డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ, బీసీఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులకు, కూలీలకు నాణ్యమైన పత్తి పండించడం కోసం పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ పై శిక్షణ కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేశారు. బీసీఐ క్షేత్ర సహాయకులు ఈరబోయిన సతీష్ మాట్లాడుతూ ..మన తాత ముత్తాతలు సేంద్రియ వ్యవసాయం చేసి మనకు చక్కటి సారవంతమైన భూమిని, వాతావరణాన్ని కలుషితం కాకుండా మనకు అందజేశారని పేర్కొన్నారు.మనం కూడా మన భూమిని భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని.. ప్రతీ రైతు వారి ఇంటి అవసరాల కోసం సహజ సిద్ధమైన సేంద్రియ వ్యవసాయం చేయాలని సూచించారు. తద్వారా మన కుటుంబాన్ని,గ్రామాన్ని, దేశాన్ని సారవంతమైన దేశంగా మార్చగలుగుతామని స్పష్టం చేశారు.ఈ సహజ సిద్ధమైన వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా వేపగింజల కషాయం, నీమాస్త్రం, వేస్ట్ డీకంపోజర్, జీవామృతం, ఘనజీవామృతం మొదలగు కషాయాల తయారీ విధానం గురించి వివరించినట్లు వెల్లడించారు.పంట ఆర్థిక నష్ట పరిమితి స్థాయి దాటిన తర్వాత మాత్రమే తక్కువ విష ప్రభావం కలిగిన పురుగుమందులను బొట్టు పద్ధతిలో చేసుకోవాలని.. పురుగు మందుల పిచికారి సమయంలో తప్పనిసరి సరైన పరికరాలతో సరైన వాతావరణ పరిస్థితుల్లోనే పిచికారి చేయాలని స్పష్టం చేశారు.18 సంవత్సరాలు నిండిన ఆరోగ్యవంతమైన వ్యక్తులు పురుగుమందులపై శిక్షణ నైపుణ్యం కలిగి ఉండాలని, గర్భిణులు, బాలింతలు పిచికారి సమయంలో వెళ్ళినట్లయితే అనారోగ్యం, అంగవైకల్యం వస్తుందని హెచ్చరించారు.వాడిన పురుగుమందు డబ్బాలను నిర్వీర్యం చేయాలని, తద్వారా నీటి ఆవరణ వ్యవస్థ కాపాడవచ్చని తెలిపారు. రసాయన పురుగుమందులు, రసాయన ఎరువులు అధికంగా వాడటం వల్ల రైతులకు ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం సమస్యలు వస్తున్నాయని చెప్పారు.

కావున రైతులు రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులను మాత్రమే వాడాలని సూచించారు. రసాయన పురుగుమందుల వాడకం వల్ల కలిగే నష్టాలు వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. తదానంతరం ప్రపంచ పత్తి దినోత్సవ వేడుకలు నిర్వహించారు.సమావేశంలో గ్రామ రైతులు, కూలీలు మాట్లాడుతూ.. బీసీఐ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బొట్ల సతీష్ కుమార్, క్షేత్ర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీఐ క్షేత్ర సిబ్బంది ఈరబోయిన సతీష్, కంచం అనిల్, రావుల రాకేష్, పెద్ది గణేష్, గ్రామ రైతులు, కూలీలు పాల్గొన్నారు.

## జమ్మికుంట రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్‌గా పూదరి రేణుక - ఏకగ్రీవంగా ఎన్నిక..



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 07/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణ, గ్రామీణ జమ్మికుంట, కేశవ పురం, మాచన పల్లి, మోత్కులగూడం, కొత్తపల్లి,పెద్దంపల్లి, రంగమ్మపల్లి, జగ్గయ్యపల్లి గ్రామాలకు సంబందించిన గౌడ సోదరులు సమావేశమై రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గా పూదరి రేణుక ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం గౌడ సంఘం నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులు గా పూదరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గట్టు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా, పెరుమండ్ల సుదర్శన్,దోనాకంటి రమేష్, బండి చంద్రమౌళి, బొంగోని పరశు రాములు, మోత్కూరి ఓదెలు,గాజుల శ్రీధర్, బండి వెంకటేశ్వర్లు, మోత్కూరి చంద్రమోహన్, గాజుల శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీధర్, దొనకంటి కృష్ణ, రంగు రమేష్,నారండ్ల సురేష్, గట్టు భద్రయ్య, పచ్చిమట్ల మొగిలి, సురువు సంపత్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ నాపై నమ్మకంతో చైర్మన్ గా ఎన్నుకున్న గౌడ సోదరులందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి గౌడ సోదరుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తానని రేణుక తెలిపారు.

## జమ్మికుంట జెడ్పీటిసి గా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ ను కలిసిన కోరే నవ్యశ్రీ రాజకుమార్ దంపతులు





కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 07/అక్షరం న్యూస్ :

జమ్మికుంట మండలం జగ్గయ్యపల్లి (రంగమ్మ పల్లి) గ్రామానికి చెందిన కోరే నవ్యశ్రీ రాజకుమార్ జమ్మికుంట జెడ్పీటీసీ గా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ ను కలిశారు. ఈ సందర్భంగా కోరే నవ్య శ్రీ - రాజకుమార్ మాట్లాడుతూ మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ వాదిగా ఉంటూ వరంగల్ వేయి స్తంభాల గుడి చైర్మన్ గా పనిచేశామని, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఎక్కువ అవకాశం కల్పించి జమ్మికుంట బీసీ మహిళకు జడ్పీటిసిగా అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, ఈ యొక్క మహిళా బీసీకి కేటాయించిన జెడ్పీటిసి స్థానాన్ని తన సతీమణి అయిన కోరే నవ్యశ్రీ కి కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని కల్పించాలని వారు కోరారు.

## మహనీయుల జీవిత చరిత్రలను యువత ఆదర్శంగా తీసుకోవాలి.

**జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్**

**ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు..**



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 07/అక్షరం న్యూస్ : ఎందరో మహనీయులు జన్మించిన పుణ్యభూమి భారత దేశమని, మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది, వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయజ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయజ్ అధ్యక్షతన వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ అయాజ్ మాట్లాడుతూ వాల్మీకి గొప్ప రచయిత అని, అతను ఒకప్పుడు దొంగ నుండి, రచయితగా మారిన గొప్ప వాడని, అయన అడుగుజాడల్లో నేటి యువత నడవాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జే.ఏ.వో రాజశేకర్ రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్ , సానిటరి ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, వార్డు ఆఫీసర్లు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత అనే నినాదంతో గ్రామాల్లో ర్యాలీ.




కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 07/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు లో భాగంగా పట్టణంలోని ఆబాది జమ్మికుంటలో పలు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించారు.ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఆరవ రోజులో భాగంగా పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం పై గ్రామా పురవీధుల్లో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయడం వల్ల ప్రజలకు విద్యార్థులకు పరిసరాల పైన అవగాహన అనుభవం వస్తుందని అన్నారు. విద్యార్థులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వలన దేశభక్తి సేవలో భాగమవుతాయని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఇంచార్జ్ శ్రీధర్, కళాశాల ఆధ్యాపకులు డి మహేష్, సిహెచ్ తిరుపతి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళ బ్లూ కోడ్స్ వాహనాలను ప్రారంభించిన పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ.



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 07/అక్షరం న్యూస్: జమ్మికుంట పట్టణ పరిధిలో మహిళా పోలీసులకు విధులను నిర్వహించడానికి మహిళ బ్లూ కోడ్స్ వాహనాలను జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మహిళా పోలీసులు పట్టణం లో ఉదయం వేళల్లో విధులు నిర్వహించేందుకు మహిళా వాహనాలను ఏర్పాటు చేసినట్లు సిఐ తెలిపారు.

## బెల్టు షాపులకు ఎన్నికల నియమావళి వర్తించదా..

**మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ**



కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 7 అక్షరం న్యూస్:ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నప్పటికీ బెల్టు షాపులకు ఎన్నికల నియమావళి వర్తించడం లేదని కాల్వ శ్రీరాంపూర్ మండల ఆయా గ్రామాల్లోని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎక్కడైతే మద్యం షాపులు ఉంటాయో అక్కడ ఉన్నచోట బెల్ట్ షాపులు ఉండకూడదు అనే నియమం ఉన్నప్పటికీ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో పెగడపల్లి గ్రామంలో బెల్ట్ షాపులు యధావిధిగా నడుస్తున్నప్పటికీ అవేమి పట్టించుకోనట్టు ఎక్సైజ్ శాఖ వ్యవహరిస్తుందని ఆయా గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు. దీన్నిబట్టి చూస్తే ఎక్సైజ్ శాఖ మామూళ్ల మత్తులో ఉన్నట్లు అనేది స్పష్టంగా అర్థమవుతుంది. గ్రామాల్లో మద్యం ఏరులై పారుతున్న పట్టించుకోవడం లేదు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. తెల్లవారుజామున 6 గంటలకు మొదలు పెడితే సాయంత్రం 11, 12 గంటల సమయాన కూడా మద్యం వికరిస్తున్నారని దీనివలన గ్రామాల్లోని యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి కుటుంబాలను పూజించలేక తరచూ గొడవలు జరుగుతున్నాయని పలువురు ఆయా గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. ఎక్సైజ్ శాఖ సిబ్బంది తనిఖీల పేరిట తూతూ మంత్రంగా వ్యవహరిస్తుందని మామూళ్ల కు అలవాటు పడి బెల్టు షాపులను నిర్వహించే వారిని అరికట్టలేక పోతున్నారని ఇప్పటికైనా సంబంధిత బెల్ట్ షాపులను పై అధికారులు పట్టించుకోని పల్లెల్లో విక్రయాలు లేకుండా చూస్తారని ఆయా గ్రామాల ప్రజలు కుటుంబాలు కోరుకుంటున్నారు.

# ధర్మపీఠంపై దాడి హేయమైన చర్య

### స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పోటీకి సిద్ధం

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 07/అక్షరం న్యూస్:

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బిఆర్ గవాయ్ పైనే ఓ మతోన్మాది షూ విసిరే ప్రయత్నం చేయడం హేయమైన చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవరెడ్డి అన్నారు. మంగళవారం రోజున పార్టీ మండల కమిటీ సమావేశం కామ్రేడ్ జక్కుల రమేష్ యాదవ్ అధ్యక్షతన సైదాబాద్ గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ బరితెగించిన మతోన్మాది రాకేష్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని,వెంటనే అరెస్టు చేసి దేశ ప్రజలకు ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ శక్తులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.భారత చరిత్రలో ఇది చీకటి రోజు అని అన్నారు.సనాతనం పేరుతో జరిగే దాడులను భారత సమాజం సహించదు అన్నారు.

ప్రధాన న్యాయమూర్తి పైన దాడి మాత్రమే కాదు, రాజ్యాంగంపై జరిగిన దాడి అన్నారు. సమిష్టిగా భారత సమాజం గవాయ్ కు సంఘీభావంగా,అండగా నిలవాలని కోరారు. ఈ బుద్ధిహీనమైన చర్య ఈ సమాజాన్ని ద్వేషం, మతోన్మాదం ఎలా ముంచెత్తాయో చూపిస్తుందని విమర్శించారు. ఈ చర్య దురదృష్టకరమని, ఖండించదగినదని, ఈ ఘటనను న్యాయవ్యవస్థపై దాడిగా పేర్కొన్నారు. ఈ ఘటన సాధారణంగా జరిగింది కాదని,స్వతంత్ర న్యాయవ్యవస్థపై జరిగిన బహిరంగ దాడిగానే పేర్కొన్నారు.దీనిని సహించలేమని, సమాజంలోని అన్ని వర్గాలు, ముఖ్యంగా న్యాయ సోదరభావం కలిగినవారు తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ఘటనను క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని, నిందితుడి వెనుక ఉన్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సనాతన ధర్మం అంటే దాడులు చేయడమా అన్నారు.

సనాతన ధర్మం పేరుతో మను ధర్మాన్ని ప్రతిష్ఠంచదలుచుకొని ఈ దాడులకు తెగబడుతున్నారన్నారు. రాజ్యంగ ధర్మం కంటే ఈ భారత దేశంలో మరేధర్మం గొప్పది కాదన్నారు. .లౌకిక, ప్రజాస్వామిక,రాజ్యాంగ ధర్మాన్ని కాపాడుకోవాలన్నారు

త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎర్ర జెండాకు ప్రజలు మద్దతుగా నిలవాలని, పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు . నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజులేని పోరాటం నిర్వహిస్తున్న సిపిఎం ఎర్ర జెండాకు ఎన్నికల్లో మద్దతు తెలిపి అత్యధిక స్థానాలను గెలిపించాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. అధిక వర్షాలు వలన నష్టపోయిన రైతాంగాన్ని నష్ట పరిహారం ఇచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

శాయంపేట నుండి సైదాబాద్ కు తారు రోడ్డు సౌకర్యం లేక దశాబ్దాలుగా గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే తార్ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు.

రెండు సంవత్సరాల క్రితం అర్హులైన పేదలను గుర్తించి అధికారులు నివేసిన స్థలాలు కేటాయించినప్పటికీ పేదలకు అందనీ ద్రాక్ష గానే మిగిలాయనీ, నాటి ఎమ్మెల్సీ, రెవెన్యూ అధికారుల సమక్షంలో లబ్ధిదారులను గుర్తించి ప్లాట్ల బౌండరీలు వేసి చేతులు దులుపుకున్నారన్నారు. అరులైన పేదలు ఇల్లు కట్టుకుందామని అప్పులు చేసి మెటీరియల్ తమ ప్లాట్లలో వేసుకుని నిర్మాణానికి పూనుకోగా అధికారులు కట్టకూడదని హెచ్చరించడం ఏమిటని ప్రశ్నించారు.

రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి అర్హులైన పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు,మండల కార్యదర్శి శీలం అశోక్, కొప్పుల శంకర్, వద్లూరి కిషోర్, మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్, దండిగారి సతీష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ గవాయ్‌పై దాడిని తీవ్రంగా ఖండించిన బీఎస్పీ




పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 07 అక్షరం న్యూస్

దేశ న్యాయ వ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయిపై సనాతన ధర్మం ముసుగులో జరిగిన మనువాద దాడిని పెద్దపల్లి బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరికిళ్ల రాజనర్సయ్య తీవ్రంగా ఖండించారు. ఈ దాడి దేశ న్యాయ వ్యవస్థ చరిత్రలో ఒక చీకటి రోజని,భారత రాజ్యాంగం,న్యాయ వ్యవస్థ స్వతంత్రత,లౌకిక ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగానే పార్టీ భావిస్తుందని అన్నారు.దేశంలో దళితులకు అత్యున్నత పదవులు దక్కుతున్నప్పటికీ ఆధిపత్య కులాల నుండి అవమానాలు మాత్రం తప్పడం లేదన్నారు. దేశంలో వేల ఏళ్లుగా అవమానాలకు గురవుతున్న జాతులకు ఆత్మగౌరవం దక్కాలంటే రాజ్యాధికారం దక్కాలని ఆకాంక్షించారు దాడికి యత్నించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కోరారు

## కలెక్టరుకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 07 అక్షరం న్యూస్

పెద్దపెల్లి జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం రోజున కలెక్టర్ కోయ శ్రీహర్షని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తాళ్ల కళ్యాణ్ మర్యాదపూర్వకంగా కలిశారు కలెక్టర్ కి పుష్పగుచ్చం అందజేసి విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు అంతేకాకుండా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఆదేశాల మేరకు కలెక్టర్ పర్యవేక్షణలో పెద్దపెల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలందరికీ సరైన మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని కళ్యాణ్ పేర్కొన్నట్లు తెలిపారు

## కాంతారా మూవీకి క్రికెటర్ రాహుల్ ఫిదా

రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమాపై సినీ, రాజకీయ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఈ మైథలాజికల్ ఫిల్మ్‌కు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ (ఫిదా అయ్యారు. తన ఇన్‌స్టా స్టోరీలో దీనిపై పోస్ట్ పెట్టారు. కాంతార చాప్టర్ 1 చూశాను. మరోసారి రిషబ్ తన ప్రతిభతో మేజిక్ చేశారు. మంగుళూరు ప్రజల నమ్మకాన్ని తెరపై అద్భుతంగా చూపించారని కేఎల్ రాహుల్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌కు కాంతార టీమ్ స్పందించింది. ఇది చూశాక ఎంతో గర్వంగా ఉందని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇది టీమ్ అందరికీ నిజంగా విన్నింగ్ మూమెంట్ అని పేర్కొంది. కేఎల్ రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపింది. కేఎల్ రాహుల్ తనకు 'కాంతార' సినిమా అంటే ఎంతో ఇష్టమని ఇటీవల చెప్పిన విషయం తెలిసిందే. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై దిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించిన తర్వాత రాహుల్ చేసుకున్న సెలబ్రేషన్స్ నెట్టింట వైరల్ అయ్యాయి. దీనిపై కేఎల్ స్పందిస్తూ.. మ్యాచ్ గెలిచాక సెలబ్రేషన్స్ నా ఫేవరెట్ సినిమాల్లో ఒకటైన 'కాంతార' స్ఫూర్తితో చేశాను. నేను ఇక్కడ ఆడుతూ పెరిగాను అని చెప్పడం నా సెలబ్రేషన్స్ ఉద్దేశం అని తెలిపారు.

### రిషభ్ పంత్ రీఎంట్రీ!

టీమ్?ఇండియా బ్యాటర్, వికెట్ కీపర్ రిషభ్ పంత్ అభిమానులకు గుడ్ న్యూస్. ఇంగ్లాండ్ పర్యటనలో గాయపడి, కొంతకాలం జట్టుకు దూరమైన పంత్ రీఎంట్రీకి సిద్ధమైనట్లు తెలుస్తోంది. గాయం నుంచి పూర్తిగా కోలుకున్న రిషభ్, త్వరలో జరగబోయే రంజీ ట్రోఫీలో తన సొంత జట్టు దిల్లీ తరఫున బరిలోకి దిగనున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే జట్టులోకి రావడమే కాకుండా రంజీ ట్రోఫీలో పంత్ దిల్లీ కెప్టెన్‌గానూ వ్యవహరిస్తాడని తెలుస్తోంది. నవంబర్ లో దక్షిణాఫ్రికాతో జరిగే రెండు టెస్టుల సిరీస్?లో పంత్ టీమ్ ఇండియాలోకి ఎంట్రీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇటీవల జరిగిన అండర్సన్ - తెందూల్కర్ ట్రోఫీ సమయంలో పాదానికి తీవ్ర గాయం కావడంతో పంత్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆ గాయంతోనే ఓ మ్యాచ్‌లో క్రీజ్‌లోకి వచ్చి హాఫ్ సెంచరీ బాదాడు. మెడికల్ స్కానింగ్‌లో పంత్ పాదం వద్ద ఎముక విరిగినట్లు తేలడంతో కనీసం ఆరు వారాలు విశ్రాంతి అవసరమని వైద్య బృందం తెలిపింది. దీంతో అతడు ఆసియా కప్‌లో ఆడలేదు. అలాగే ప్రస్తుతం వెస్టిండీస్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లోనూ పాల్గొనలేదు. ప్రస్తుతం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఉన్న పంత్ పూర్తిగా కోలుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రిహాబిటేషన్?లో ఉన్న పంత్, ఈ వారం చివర్లో బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్?లో ఫిట్‌నెస్ టెస్టు హాజరుకానున్నాడు. అయితే ఇప్పటికే ఫిట్?గా ఉన్న పంత్, మొబిలిటీ వ్యాయామాలు, వెయిట్ ట్రైనింగ్ కసరత్తుల ద్వారా తన పాదాన్ని బలోపేతం చేసుకునే పనిలో ఉన్నాడు. బ్యాటింగ్ ప్రాక్టీస్?ను కూడా చేస్తున్నాడు. బీసీసీఐ నుంచి మెడికల్ క్లియరెన్స్ వస్తే పంత్ త్వరలో జరగబోయే రంజీ ట్రోఫీలో దిల్లీ జట్టు తరఫున ఆడనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్?తో అక్టోబర్ 15 నుంచి జరిగే మ్యాచ్?లో బరిలోకి దిగే అవకాశం ఉంది.

## విద్యార్థులకు టై.. బెల్టుల పంపిణీ

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబరు 07: మండలంలోని కోమల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 51 మంది విద్యార్థ స్టిలకు సిఆర్పిఎఫ్ జవాన్ అజ్మీర రమేష్ మంగళవారం టై, బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అజ్మీర రమేష్ మాట్లాడుతూ బాల్యంలో తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్న జ్ఞాపకాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాన్ సుందర్ రావు, ఉపాధ్యాయులు సంతోష్ రెడ్డి, పుష్ప, అన్నపూర్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కార్తికేయ తొలిహీరో..అల్లరి నరేశ్



మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన 'కార్తికేయ' చిత్రం కోసం తొలుత అల్లరి నరేశ్‌ను అడిగారట. ఆయనను ఉద్దేశించి కథను సిద్దం చేసుకున్నట్లు చందు మొండేటి తెలిపారు. ఈ సినిమా నిఖిల్ చేయగా టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్ సెట్ చేసింది. హీరో నిఖిల్ కెరీర్‌లో బి÷-గగెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. సుమారు రూ.6 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ సినిమా దాదాపు రూ.20 కోట్లు వసూళ్లు సాధించింది. ముందుగా ఈ కథను దర్శకుడు చందూ మొండేటి.. నరేశ్‌కే వినిపించారు. స్టోరీ తనకు బాగా నచ్చినా ఒక్క కారణంతో ఆయన ఈ చిత్రంలో నటించేందుకు అంగీకరించలేదు. అదేంటంటే.. సుబ్రహ్మణ్యపురం అనే గ్రామంలో సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో పాములు ఎక్కువగా కనిపించిన సంగతి తెలిసిందే. ఆ సన్నివేశాలే ఈ సినిమాకి కీలకం. వ్యక్తిగతంగా తనకు పాములంటే భయపడడం వల్ల నరేశ్ ఆ సినిమాని తిరస్కరించారట. ఓ ఇంటర్వ్యూలో ఆయనే ఈ వివరాలు పంచుకున్నారు. బయటేకాదు సినిమాల్లో కనిపించే పాముల దృశ్యాలను చూసినా ఇప్పటికీ భయపడతానన్నారు. ఈ సినిమాకి సీక్వెల్‌గా 'కార్తికేయ 2' రూపొందింది. 'కార్తికేయ' పార్ట్ 2 నిఖిల్‌కి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది. ఒకవేళ అల్లరి నరేశ్ 'కార్తికేయ'లో నటించి ఉంటే అప్పటి నుంచే ఆయన సీరియస్ కథల్లో కనిపించేవారేమో. సీరియస్ లుక్‌లో ప్రేక్షకులు తనని అంగీకరిస్తారా, లేదా? అనే సందేహానికి 'మహర్షి' చిత్రంలో పోషించిన రవిశంకర్ పాత్ర జవాబుగా నిలిచిందని, ఆ క్యారెక్టరే పవర్‌ఫుల్ స్టోరీల్లో నటించేందుకు ధైర్యాన్నిచ్చిందని నరేశ్ మరో సందర్భంలోనూ పంచుకున్నారు. వరుసగా యాక్షన్ తరహా స్జబెక్ట్‌లకే పరిమితం కాకుండా కామెడీ సినిమాలూ చేస్తుంటానని చెప్పారు.

# చాపెల్ చేసిన తప్పు గంభీర్ కూడా చేస్తున్నాడా?



గౌతమ్ గంభీర్, హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత జట్టు.. వరుస పరాజయాలు ఎదుర్కొంది. స్వదేశంలో న్యూజిలాండ్ చేతుల్లో టెస్టు సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన టీమిండియా, ఆస్ట్రేలియా టూర్‌లో టెస్టు సిరీస్ కోల్పోయింది. అయితే 2025 ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంతో గంభీర్ ఊరట దక్కింది. ఈ సక్సెస్ తర్వాత భారత జట్టులో చాలా మార్పులు వచ్చాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ వంటి సీనియర్లు, టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకున్నారు. తప్పుకున్నారని అనేకంటే, తప్పించారని అనడమే సమంజసమేమో! తాజాగా ఆస్ట్రేలియా టూర్‌కి ముందు రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించింది భారత జట్టు. శుభ్‌మన్ గిల్‌కి వన్డే, టెస్టు కెప్టెన్సీలను అప్పగించింది. ఇది భారత క్రికెట్ ఫ్యాన్స్‌కి 20 ఏళ్ల క్రితం జరిగిన సంఘటనను గుర్తుకు తెస్తోంది. 2007లో భారత జట్టు హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్న గ్రెగ్ ఛాపెల్, సౌరవ్ గంగూలీని కెప్టెన్సీ నుంచి తప్పించి, రాహుల్ ద్రావిడ్‌కి కెప్టెన్సీ అప్పగించాడు. ఈ మార్పు, టీమిండియాపై తీవ్రంగా ప్రభావం చూపించింది. ఆరంభంలో వరుస విజయాలు అందుకున్న రాహుల్ అండ్ టీమ్, 2007 వన్డే వరల్డ్ కప్‌లో బంగ్లాదేశ్ చేతుల్లో చిత్తుగా ఓడి, గ్రూప్ స్టేజ్ నుంచే నిష్క్రమించింది. 2003 వన్డే వరల్డ్ కప్‌లో గంగూలీ కెప్టెన్సీలో ఫైనల్ చేరిన భారత జట్టు నుంచి ఇలాంటి పర్ఫామెన్స్ ఎవ్వరూ ఊహించలేదు. 2003 నుంచి 20 ఏళ్ల తర్వాత 2023లో రోహిత్ శర్మ కెప్టెన్సీలో వన్డే వరల్డ్ కప్ ఫైనల్ చేరింది భారత జట్టు. ఈసారి కూడా ఆస్ట్రేలియా చేతుల్లోనే ఫైనల్ ఓడింది. మళ్లీ 2027లో కొత్త కెప్టెన్ కెప్టెన్సీల ఆడనుంది. ఇవన్నీ చూస్తుంటే 2007 వన్డే వరల్డ్ కప్‌లో భారత జట్టుకి ఎదురైన పరాభవం, 2027 రిపీట్ అవుతుందేమోనని భారత క్రికెట్ అభిమానులు ఆందోళన చెందుతున్నారు .

# మహిళల వన్డే ప్రపంచ కప్‌లో సౌతాఫ్రికా తొలి విజయం

### న్యూజిలాండ్ పై సఫారీ జట్టు 6 వికెట్ల తేడాతో విక్టరీ

మహిళల వన్డే ప్రపంచ కప్‌లో సౌతాఫ్రికా తన తొలి విజయాన్ని నమోదు చేసింది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో సఫారీ జట్టు 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 231 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ సాధారణ లక్ష్యాన్ని సౌతాఫ్రికా 40.5 ఓవర్లలో కేవలం 4 వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్ తజ్మిన్ బ్రిట్స్ (101బీ 89 బంతుల్లో 15 ఫోర్లు, 1 సిక్స్) శతకంతో అద్భుతంగా ఆడి జట్టుకు సులభ విజయాన్ని అందించింది. సునే లూస్ (83లిబీ 114 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) కూడా అద్వితీయంగా రాణించింది. న్యూజిలాండ్‌కు ఇది వరుసగా రెండో ఓటమి. కాగా, మొదట బ్యాటింగ్ చేసిన కివీస్ జట్టులో కెప్టెన్ సోఫీ డివైన్ (85బీ 98 బంతుల్లో 9 ఫోర్లు) అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. బ్రూక్ (45బీ 37 బంతుల్లో 6 ఫోర్లు), జార్జియా ప్లిమ్మర్ (31), అమేలియా కెర్ (23) కొంతమేర పరుగులు సాధించారు.

# వన్డే, టీ20 సిరీస్ కు ఆస్ట్రేలియా జట్లు ప్రకటన

### కెప్టెన్‌గా మిచెల్ మార్ష్

ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య త్వరలో వన్డే, టీ20 సిరీస్ జరగనున్నాయి. అక్టోబర్ 19న ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల వన్డే, ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడనున్నాయి. ఇప్పటికే భారత జట్టును ప్రకటించింది. వన్డే కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ కు బీసీసీఐ బాధ్యతలు అప్పగించింది. తాజాగా క్రికెట్ ఆస్ట్రేలియా వైట్ బాల్ సిరీస్‌ల కోసం తమ ఆటగాళ్లను ప్రకటించింది. 2 ఫార్మాట్‌లకు కెప్టెన్‌గా ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్‌ను నియమించారు. క్రికెట్ ఆస్ట్రేలియా త్వరలో జరగనున్న ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా వైట్-బాల్ సిరీస్ కోసం తన జట్లను అక్టోబర్ 7న ప్రకటించింది. వన్డేల కోసం 15 మంది సభ్యుల జట్టును ఎంపిక చేయగా, తొలి రెండు టీ20లలో 14 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. ఆసీస్ రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ విశ్రాంతి తీసుకున్నాడు, దాంతో మిచెల్ మార్ష్ తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకోనున్నాడు. ఆస్ట్రేలియా వన్డే వరల్డ్ కప్, భవిష్యత్ టోర్నమెంట్‌లకు జట్టును తయారుచేస్తుంది. దాంతో యువ ఆటగాళ్లు మాట్ రెన్షా, మిచెల్ ఓవెన్ వన్డేలలో అరంగేట్రం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఎడమచేతి వాటం బ్యాటర్ మాట్ రెన్షా ఆస్ట్రేలియా ఏ జట్టుకు ఆడుతూ నిలకడగా రాణించాడు. దాంతో చివరికి ఆస్ట్రేలియా జాతీయ జట్టుకు న్డేలో అరంగేట్రం చేయవచ్చు. జూలైలో శ్రీలంక ఏతో జరిగిన మ్యాచ్‌లలో ఇటీవలి స్కోర్లు 80, 106, 62 అతడికి జాతీయ జట్టు నుంచి పిలుపు వచ్చేలా చేశాయి. స్టీవ్ స్మిత్, గ్లెన్ మాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్ వంటి సీనియర్ ఆటగాళు ఈ ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో 2027 న్డే ప్రపంచ కప్‌నకు ముందు ఆస్ట్రేలియా దీర్ఘకాలిక ప్లాన్ పై ఫోకస్ చేసింది. దాంతో రెన్షా మిడిల్ ఆర్డర్‌లో ఉండటం చాలా కీలకమని ఆసీస్ మేనేజ్‌మెంట్ భావించింది. టీమిండియాతో తలపడే ఆస్ట్రేలియా జట్టుకు మిఛెల్ మార్ష్ కేప్టెన్ గా వ్యవహరించనున్నాడు. గాయాల కారణంగా గ్లెన్ మాక్స్‌వెల్, ప్యాట్ కమిన్స్ చోటు దక్కించుకోలేకపోయారు. వెన్ను నొప్పితో బాధపడుతున్నాడు కమ్మిన్స్. ఇప్పుడిప్పుడే కోలుకుంటోన్నాడు. అతనికి మరింత విశ్రాంతి ఇవ్వాల్సి ఉందని క్రికెట్ ఆస్ట్రేలియా భావించింది. అతన్ని జట్టులోకి తీసుకోలేదు. కమ్మిన్స్ స్థానంలో మిచెల్ మార్ష్ కు కేప్టెన్సీ పగ్గాలు అప్పగించింది.



గ్లెన్ మాక్స్‌వెల్ కూడా గాయం నుంచి కోలుకోలేదు. రిస్ట్ ఫ్రాక్చర్ కు అతను ట్రీట్మెంట్ తీసుకుంటోన్నాడు. దీంతో భారత్ తో జరగబోయే వన్డే, టీ20 జట్ల నుండి అతన్ని తప్పించారు. బిగ్ బాష్ లీగ్ నాటికి మ్యాక్స్ వెల్ కోలుకునే అవకాశం ఉంది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ పై వేటు పడింది. పేలవ ఫామ్ కారణంగా జట్టులో చోటు కోల్పోయాడు.

ఇండియాతో వన్డే, టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్లు

ఆస్ట్రేలియా వన్డే జట్టు: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కానోలీ, అలెక్స్ కేరీ (వికెట్ కీపర్), బెన్ ద్వార్షుయిస్, కామెరాన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మాథ్యూ రెన్షా, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), మిచెల్ ఓవెన్, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా.

టీ20లు (మొదటి 2 మ్యాచ్‌లు): మిచెల్ మార్ష్ (కెప్టెన్), సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షుయిస్,జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మాథ్యూ కుహ్నెమన్, జోష్ ఇంగ్లిస్, మార్కస్ స్టోయినిస్, మిచెల్ ఓవెన్, మాథ్యూ షార్ట్, ఆడమ్ జంపా.

### ఆస్ట్రేలియా పర్యటన కోసం భారత జట్టు

భారత వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, యశస్వి జైస్వాల్.

భారత టీ20%×% జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), నితీష్ కుమార్ రెడ్డి, శివం దూబే, తిలక్ వర్మ, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), సంజు సామ్సన్ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, రింకు సింగ్,హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్.

# అప్పుడే ఓటిటిలోకి ఇడ్లీ కొట్టు

తమిళ స్టార్ హీరో ధనుష్ ఇటీవల ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామా తెలుగులో ఇడ్లీ కొట్టు. అక్టోబర్ 1న దసరా కానుకగా విడుదలైన ఈ సినిమా మొదటి షో నుంచే థియేటర్లలో మంచి హిట్ టాక్ దక్కించుకుంది. విమర్శకుల ప్రశంసలు, ప్రేక్షకుల ఆదరణ ? రెండింటిని సొంతం చేసుకుంది. ఇక తాజాగా ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ఎంట్రీకి సిద్ధమవుతున్నట్టు టాక్ నడుస్తోంది. రిలీజ్ అయిన నెల రోజుల్లోపే డిజిటల్ ప్రీమియర్‌కి వస్తుందన్న వార్త ఫ్యాన్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న దాని ప్రకారం, ఇడ్లీ కడై ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకొగా. ఈ సినిమా అక్టోబర్ 29 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుందని టాక్ వినిపిస్తోంది. అంటే, థియేటర్లలో ఇంకా రన్ అవుతున్నప్పుడే డిజిటల్ ఎ÷-లాట్‌ఫార్మ్‌కి రావడం పెద్ద సర్ప్రైజ్. ఇక ధనుష్ కేవలం హీరోగానే కాకుండా రైటర్, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌గా కూడా పనిచేయడం ఈ మూవీకి మరింత హైప్ తెచ్చింది. అరుణ్ విజయ్, సత్యరాజ్, సముద్రఖని, నిత్యా మీనన్, షాలిని పాండే వంటి స్టార్స్ ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. గ్రామీణ నేపథ్యంలో నడిచే ఈ కథలో ధనుష్ 'మురుగన్' పాత్రలో కనిపిస్తాడు. కుటుంబ వారసత్వాన్ని కాపాడుకోవడం, ఆధునిక ఆశయాలను నెరవేర్చు కోవడం మధ్య కన్ఫ్యూజ్ అయ్యే యువకుడి ఎమోషనల్ జర్నీని ఈ సినిమా చూపిస్తుంది. చివరికి తన మూలాలను తిరిగి చేరుకునే మురుగన్ పాత్రలో ధనుష్ నేచురల్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. తిరుచిత్రంబలం తర్వాత నిత్యా మీనన్‌తో ఆయన జోడీ ఈ సినిమాకు మరో హైలైట్. జివి ప్రకాష్ మ్యూజిక్ కూడా సినిమాకు బలంగా నిలిచింది. మొత్తంగా, థియేటర్లలో బజ్ క్రియేట్ చేసిన ఇడ్లీ కడై ఇప్పుడు ఓటీటీ లోనూ అదే మంత్రాన్ని కొనసాగించనుంది.

# కమల్, రజనీ మల్టీస్టారర్ మూవీ

### తాను దర్శకత్వం వహించడం లేదన్న ప్రదీప్ రంగనాథ్

అగ్ర కథానాయకులు రజనీకాంత్, కమల్‌హాసన్ 46 ఏళ్ల తర్వాత కలిసి స్క్రీన్ పంచుకోనున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ అధికారికమైనప్పటినుంచి దీనికి సంబంధించిన అనేక వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కోలీవుడ్ దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించను న్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా దీనిపై ఆయన స్పందిస్తూ... తాను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదని తెలిపారు. ఆ సినిమాకు నాకు దర్శకత్వం ఆఫర్ వచ్చిందో, లేదో కూడా నేను చెప్పను. కానీ, నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదు. ఎందుకంటే ప్రస్తుతం దర్శకత్వం మీద కంటే యాక్టింగ్ మీదే ఫోకస్ పెట్టాలనుకుంటున్నాను. కమల్-రజనీకాంత్ మల్టీస్టారర్ గురించి ఇంతకంటే ఏం చెప్పలేనని అన్నారు. నేను రజనీకాంత్‌కు వీరాభిమానిని. ఇప్పటివరకూ విడుదలైన ఆయన సినిమాలు మొదటిరోజు మొదటి ఆట చూశాను. 'డ్రాగన్' విడుదలయ్యాక ఆయన నన్ను ప్రశంసిం చారు. ఆ




మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ప్రదీప్ తెలిపారు. ఇటీవల జరిగిన సైమా అవార్డుల వేడుకలో కమల్‌హాసన్ ఈ మల్టీస్టారర్ గురించి అధికారికంగా వెల్లడిం చారు. 'మీరు, రజనీకాంత్ కాంబినేషన్‌లో ఓ సినిమాను ఆశించవచ్చా' అని వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికర సమాధానమిచ్చారు. ప్రేక్షకులు మా కాంబినేషన్‌ను ఇష్టపడితే మంచిదే కదా.. వారు సంతోషంగా ఉంటే మాకూ ఆనందమే. మేమిద్దరం కలిసి నటించాలని ఎన్నోఏళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాం. కానీ, ఇన్ని రోజులు అది కుదర్లేదు. త్వరలోనే మీ ముందుకు కలిసిరానున్నాం. అది మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తుందని స్పష్టంచేశారు. దీంతో ఈ బిగ్ మల్టీస్టారర్ అధికారికమైంది.

# జ్యువెలరీ యాడ్ ఫిల్మ్‌లో బాలయ్య కూతురు తేజశ్విని

టాలీవుడ్ లో స్టార్ హీరోల కొడుకులు హీరోలుగా వెండితెరపై ఎంట్రీ ఇస్తారు కానీ వారి డాటర్స్ మాత్రం స్క్రీన్ పై కనిపించడం అరుదు. గతంలో సూపర్ స్టార్ కృష్ణ కూతురు మంజుల హీరోయిన్ గా బాలయ్య సరసన చేయబోతోంది అంటే ఫ్యాన్స్ చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. అందుకే చాలా వరకు హీరోల డాటర్స్ స్క్రీన్ పై కనిపించేందుకు ఇష్టపడరు. ప్రస్తుతం స్టార్ హీరోలైన చిరు, బాలయ్య డాటర్స్ నిర్మాతలుగా రాణిస్తున్నారు. వెంకీ డాటర్స్ సినిమాలు దూరంగా ఇతర రంగాలలో రాణిస్తున్నారు.

కానీ బాలయ్య చిన్న కూతురు నందమూరి తేజశ్వని ఇప్పుడు కెమెరా ముందుకు వస్తోంది.



ప్రస్తుతం అఖండ 2 కు సహ నిర్మాతగా కూడా తేజు వ్యవహరిస్తోంది. ఇన్నిరోజులు తండ్రి బాలయ్య సినిమాల వ్యవహారాలు చూస్తూ వస్తున్న తేజు ఇప్పుడు కేమెరా ముందు నటించింది. హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్‌కు నందమూరి తేజస్విని బ్రాండ్ అంబాసిడర్ గా వ్యహరిస్తోంది. ఇటీవలే హైదరాబాద్‌లో ఈ యాడ్ షూట్ కూడా ఫినిష్ చేసారు తేజస్విని. ఈ జ్యువెలరీ బ్రాండ్ మరియు ఇతర ప్రమోషన్స్ గురించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609